# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 31-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:131 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## తెరకెక్కుతున్న హనీమూన్ మర్డర్ కేసు

మేఘాలయలో హనీమూన్ మర్డర్ కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఉదంతం ఆధారంగా బాలీవుడ్ సినిమా రానుంది. ఈ కేసులో వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని చెబుతూ.. సినిమా తీసేందుకు తమ ఆమోదం తెలిపినట్లు రాజా రఘువంశీ కుటుంబ సభ్యులు తెలిపారు. బాలీవుడ్ దర్శకుడు ఎస్ పీ నింబావత్ డైరెక్షన్ లో 'హనీమూన్ ఇన్ షిల్లాంగ్' పేరుతో తెరకెక్కనుంది.




## రష్యాలో భారీ భూకంపం

**రిక్టర్ స్కేలుపై 8.8 తీవ్రత నమోదు**

- పలు దేశాల్లో 3 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తుతో అలలు
- అమెరికా సునామీ హెచ్చరికల వ్యవస్థ తాజా అలర్ట్
- మరిన్ని దేశాలకు సునామీ ముప్పు



02

## విజయవాడ ప్రకాశం బ్యారేజికి భారీగా వరద

- పులిచింతల నుంచి 65 వేల క్యూసెక్కులు దిగువకు విడుదల
- ప్రకాశం బ్యారేజ్ వద్దకు భారీగా వరద నీటి ప్రవాహం
- నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన అధికారులు



02



## సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత
# కొనసాగుతోంది

**- విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్**

- నీరు, రక్తం కలిసి ప్రవహించవని పునరుద్ఘాటన
- నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను మార్చవచ్చని మోదీ నిరూపించారని వ్యాఖ్య
- పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడే వరకు ఈ నిలిపివేత కొనసాగుతుంది
- భారత రైతుల ప్రయోజనాల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు
- ఆర్టికల్ 370 రద్దు, సింధూ జలాల ఒప్పందంపై తీసుకున్న చర్యలు ఇందుకు నిదర్శనం

న్యూఢిల్లీ,జూలై30,(నిజం చెపుతాం) పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఆయన పునరుద్ఘాటించారు. బుధవారం నాడు రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడే వరకు ఈ నిలిపివేత కొనసాగుతుందని తేల్చి చెప్పారు.సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో అధికారంలో ఉన్న పాలకులు భారత రైతుల ప్రయోజనాల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. నెహ్రూ హయాంలోని తప్పిదాలను సరిదిద్దలేమని గతంలో 60 ఏళ్లు పాలించిన వారు చెబుతూ వచ్చారని, అయితే మోదీ ప్రభుత్వం వాటిని మార్చవచ్చని నిరూపించిందని అన్నారు.ఆర్టికల్ 370 రద్దు, సింధూ జలాల ఒప్పందంపై తీసుకున్న చర్యలు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందానికి అవసరమైన మార్పులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను ఐక్యరాజ్యసమితి తొలిసారి తన నివేదికలో ప్రస్తావించిందని ఆయన గుర్తు చేశారు.

## ఉరకలెత్తుతున్న కృష్ణమ్మ...

- శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 3 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు
- సుంకేశుల, జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి 2,89,670 క్యూసెక్కుల వరద నీరు
- ప్రస్తుతం శ్రీశైలం ఔట్ ఫ్లో 3,02,478 క్యూసెక్కులు
- ప్రస్తుత నీటి మట్టం 882.80 అడుగులు




02

## ఈడీ విచారణకు హాజరైన ప్రకాష్ రాజ్

- మొత్తం 29 మందికి ఈడీ అధికారులు ఇటీవల నోటీసులు
- బెట్టింగ్ యాప్ ప్రచారం కేసులో మనీలాండరింగ్ వ్యవహారం జరిగినట్లు అధికారులు అనుమానం

హైదరాబాద్,జూలై30,(నిజం చెపుతాం) ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ బుధవారం ఉదయం హైదరాబాద్ లోని బషీర్‌బాగ్ లో ఉన్న ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయానికి చేరుకున్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసుకు సంబంధించి అధికారులు పంపించిన నోటీసులకు ఆయన స్పందించారు. ఇందులో భాగంగానే ఈ రోజు విచారణ కోసం అధికారుల ముందు హాజరయ్యారు. ప్రస్తుతం అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం.



## బుర్కినాఫాసోలో సైనిక స్థావరంపై దాడి

- 50 మంది సైనికుల మృతి
- దాడిలో పాల్గొన్న 100 మంది ఉగ్రవాదులు
- దాడి అనంతరం స్థావరాన్ని తగలబెట్టిన వైనం
- దాడిచేసిన జేఎన్ఐఎం అల్‌ఖై



02

## నాగార్జునసాగర్ జల సవ్వడి..

- నిండు కుండలా సాగర్..
- నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న భారీ ఇన్ ఫ్లో
- 26 క్రస్ట్ గేట్లు పైకి ఎత్తి దిగువకు నీటి విడుదల



నాగార్జునసాగర్,: నాగార్జున సాగర్ జలాశయంనుంచి క్రస్ట్ గేట్ల నుంచి జాలువారుతున్న కృష్ణమ్మ సోయగాలను పర్యాటకులు కనులారా తిలకిస్తున్నారు. బిరా బిరా మంటూ పరిగెడుతూ కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ సందడి చేస్తోంది. నాగార్జునసాగర్ జలాశయం నుంచి కిందకు అందంగా కృష్ణమ్మ పరవళ్లు పెడుతుండడాన్ని చూసేందుకు జనాలు ఎగబడుతున్నారు. నాగార్జున సాగర్ 26 గేట్ల నుంచి జాలువారుతున్న కృష్ణమ్మ సోయగాలను పర్యాటకులు కనులారా తిలకిస్తున్నారు. పాలనురగలా స్పీల్ వే గుండా కృష్ణమ్మ పరవళ్లు తోక్కుతోంది. సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి దిగువకు పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ జలసోయగాలు వీక్షించేందుకు సందర్శకులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

## జమ్మూకశ్మీర్‌లో మరో ఎన్‌కౌంటర్..

- పూంచ్ సెక్టార్‌లో బుధవారం ఉదయం ఎన్‌కౌంటర్
- ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు కాల్పులు
- ఇద్దరు ముష్కరులు హతం.. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా అనుమానం



జమ్మూకశ్మీర్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. పూంచ్ సెక్టార్‌లో ఈ రోజు ఉదయం చోటుచేసుకున్న ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరులను ఆపరేషన్ మహాదేవ్ ద్వారా హత మార్చిన రోజుల వ్యవధిలోనే ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం.పూంచ్ సెక్టార్‌లోని జెన్ ప్రాంతంలో కంచె వెంబడి బుధవారం ఉదయం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు వెంటనే కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ఇద్దరు ముష్కరులు హతమయ్యారు. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించింది.

## గొర్రెల పెంపకం కుంభకోణంపై ఈడీ సోదాలు



హైదరాబాద్: తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో జరిగిన రూ. 700 కోట్ల గొర్రెల పంపిణీ కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బుధవారం ఎనిమిది చోట్ల దాడులు నిర్వహించింది. ఈడీ బృందాలు తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య మాజీ మేనేజింగ్ డైరెక్టర్ సబావత్ రామచందర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఓఎస్డీ జి.కళ్యాణ్ సహా అనేక మంది అనుమానితులకు చెందిన ఇళ్ళు, ఇతర ప్రాంగణాలలో సోదాలు నిర్వహించాయి.

## రాజస్థాన్‌ను ముంచెత్తుతున్న భారీ వర్షాలు

- రైలు పట్టాలపై భారీగా వరద నీరు



02

## గురుకుల విద్యార్థుల గోస కనిపించకపోవడం అమానవీయం

- గురుకుల పాఠశాలలను వేధిస్తున్న తీవ్రమైన సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదు
- ప్రాథమిక సౌకర్యాల కోసం విద్యార్థులు పాదయాత్రలు
- భవిష్యత్ తరాలకు కీలకమైన విద్యా రంగంపై నిర్లక్ష్యం
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావు



# గురుకుల విద్యార్థుల గోస కనిపించకపోవడం అమానవీయం

హైదరాబాద్: గురుకుల పాఠశాలలను వేధిస్తున్న తీవ్రమైన సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రాథమిక సౌకర్యాల కోసం విద్యార్థులు పాదయాత్రలు కూడా చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావు( విమర్శించారు. జోగుళాంబ గద్వాల్ జిల్లాలోని అలంపూర్‌లో గురుకుల పాఠశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన పాదయాత్రను హరీష్ రావు ప్రస్తావిస్తూ, తరగతి గదుల్లో ఉండాల్సిన పిల్లలు ఆహారం, నీరు, గౌరవం కోసం నిరసనలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి) ఎన్నికల లాభం కోసం రాజకీయాలపై దృష్టి సారించి, భవిష్యత్ తరాలకు కీలకమైన విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు.ప్రశ్నించిన వారిపై, ప్రతిపక్షాలపై జులుం ప్రదర్శించే రేవంత్ రెడ్డి తమ సమస్యలు పరిష్కరించాలంటూ పాదయాత్ర చేస్తున్న ఈ గురుకుల విద్యార్థులకు ఏమని సమాధానం చెబుతావు? అని ప్రశ్నించారు. పరిపాలన గాలికి వదిలేసి, అనునిత్యం రాజకీయాలు చేసే రేవంత్ రెడ్డికి( కాంగ్రెస్ పార్టీకి గురుకుల విద్యార్థుల గోస కనిపించకపోవడం అమానవీయమన్నారు. తరగతి గదుల్లో ఉండాల్సిన భావి భారత విద్యార్థులను నడిరోడ్డు ఎక్కించిన దుర్మార్గ చరిత్ర ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదని మండిపడ్డారు.చదువుకోవాల్సిన పిల్లలను పట్టెడు అన్నం కోసం, తాగు నీళ్ళ కోసం పాదయాత్రలు చేసే దుస్థితిని కాంగ్రెస్ కలిగించిందన్నారు. “మాకు న్యాయం కావాలి” అని నినాదాలు చేసినందుకు పోలీసులను పెట్టి, బలవంతంగా డీసీఎంలలో విద్యార్థులను తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రష్యాలో భారీ భూకంపం

రష్యాలో భారీ భూకంపం సంభవించడంతో ప్రపంచ దేశాల్లోనూ కలకలం రేగింది. 8.8 తీవ్రతతో ప్రకంపనలు రావడంతో పలు దేశాలను సునామీ తాకింది. తాజాగా, అమెరికా సునామీ హెచ్చరికల వ్యవస్థ మరికొన్ని దేశాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది. రష్యా, హవాయి దీవులు, ఈక్వెడార్ 3 మీటర్ల కంటే ఎత్తయిన అలలతో సునామీ వచ్చే అవకాశం ఉంది. జపాన్, చిలీ, కోస్టారికా, పెరు, సోలోమన్ ఐలాండ్స్, కిరిబాటి, సమోవా, ఫ్రెంచ్ పాలినేషియా దీవులు, గ్వామ్, పాల్మిరా ఐలాండ్, మిడ్ వే ఐలాండ్, జాన్ స్టన్ అటోల్, జార్విస్ దీవులకు 1 మీటర్ నుంచి 3 మీటర్ల అలలతో సునామీ వచ్చే అవకాశం ఉంది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండోనేషియా, ఫిజీ, ఎల్ సాల్వడార్, గ్వాటెమాలా, పపువా న్యూగినీ, తైవాన్, ఫిలిప్పీన్స్, నికరాగువా, మెక్సికో, కొలంబియా, పనామా, కుక్ ఐలాండ్స్, అంటార్కిటికా ప్రాంతాలకు 0.3 మీటర్ల నుంచి 1 మీటరు ఎత్తు అలలో సునామీ వచ్చే అవకాశం ఉంది. చైనా, ఉత్తర కొరియా, దక్షిణ కొరియా, వియత్నాం, బ్రూనై, మలేషియా దేశాలకు 0.3 మీటర్ల కంటే తక్కువ ఎత్తుతో అలలు వచ్చే అవకాశం ఉందని అమెరికా సునామీ హెచ్చరికల వ్యవస్థ వెల్లడించింది.

# విజయవాడ ప్రకాశం బ్యారేజికి భారీగా వరద...

విజయవాడ ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. ఎగువ ప్రాజెక్టుల నుంచి భారీగా వరద నీరు వస్తున్నందున అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.పులిచింతల ప్రాజెక్టు నుంచి ప్రకాశం బ్యారేజీకి 65 వేల క్యూసెక్కుల వరద నీరు విడుదల అవుతోంది. ప్రకాశం బ్యారేజీకి వస్తున్న వరదకు అనుగుణంగా నీటిని కిందకు విడుదల చేస్తున్నామని అధికారులు తెలిపారు. బ్యారేజీకి ఎగువ, దిగువ ప్రాంత ప్రజలకు వరద హెచ్చరికలు జారీ చేశారు.ప్రకాశం బ్యారేజీకి ఈరోజు (బుధవారం) మధ్యాహ్నానికి వరద పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. రాబోయే రెండు రోజుల్లో దాదాపు మూడు లక్షల క్యూసెక్కుల వరకు పెరిగే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న అధికారులతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అత్యవసరంగా సమీక్ష నిర్వహించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలానే ఇసుక బస్తాలు, ఇతర రక్షణ చర్యలు చేపట్టేలా స్థానికంగా ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎక్కడ ఎటువంటి సమాచారం వచ్చినా క్షేత్ర స్థాయిలోకి వెళ్ళి పరిస్థితిని బట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కృష్ణానదిలో ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం, నాటు పడవుల్లో ప్రయాణించడం వంటివి చేయవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

# బుర్కినాఫాసోలో సైనిక స్థావరంపై దాడి..

బుర్కినా ఫాసో ఉత్తర ప్రాంతంలోని ఓ సైనిక స్థావరంపై సాయుధులు జరిపిన దాడిలో సుమారు 50 మంది సైనికులు మరణించారు. సోమవారం బౌల్సా ప్రావిన్స్‌లోని డార్గోలో ఉన్న సైనిక స్థావరంపై ఈ దాడి జరిగింది. జమాఅత్ నస్ర్ అల్-ఇస్లామ్ వాల్-ముస్లిమీన్ (జేఎన్ఐఎం) అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. సుమారు 100 మంది ఉగ్రవాదులు ఈ దాడిలో పాల్గొన్నారు. దాడి తర్వాత స్థావరాన్ని తగలబెట్టి దోచుకున్నట్టు వారు తెలిపారు. పశ్చిమ ఆఫ్రికా అంతటా దాడులు చేస్తున్న అనేక సాయుధ సమూహాలలో జేఎన్ఐఎం ఒకటి. ఇది అల్ ఖైదాకు అనుబంధంగా పశ్చిమ ఆఫ్రికాలో పనిచేస్తున్న సంస్థ. ఇది వందలాది మంది పౌరులు, సైనికుల మరణాలకు కారణమవుతోంది. బుర్కినా ఫాసోలో, ముఖ్యంగా రాజధానికి వెలుపల, దేశంలోని చాలా భాగాలను నియంత్రిస్తున్న సాయుధ సమూహాల దాడులు ఇటీవల బాగా పెరిగాయి. సైనిక నాయకుడు ఇబ్రహీం ట్రాయోర్ రాజకీయ, సైనిక మిత్రదేశాలను పునర్వ్యవస్థీకరించినప్పటికీ, ఇస్లామిస్ట్ సమూహాలను నియంత్రించడంలో విఫలమయ్యారు.

# రాజస్థాన్‌ను ముంచెత్తుతున్న భారీ వర్షాలు..

రాజస్థాన్‌ను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. వర్షాల కారణంగా వరదలు పోటెత్తుతుండటంతో లోతట్టు ప్రాంతాలు జలాశయాలను తలపిస్తున్నాయి. తాజాగా సవాయి మాధోపూర్ రైల్వేస్టేషన్‌లో పట్టాలపై భారీగా వరద చేరింది. దీంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వెంటనే రంగంలోకి దిగిన భద్రతా సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. ఇక, వర్షాల కారణంగా టోంక్ కోర్టు ప్రాంగణంతో పాటు రహదారులు నీటమునిగి చెరువులను తలపిస్తున్నాయి.

# ఉరకలెత్తుతున్న కృష్ణమ్మ ..

కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నది పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. సుంకేశుల, జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఈ ప్రాజెక్టుల నుంచి శ్రీశైలం జలాశయానికి 2,89,670 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నుంచి 3,02,478 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది.8 స్పిల్ వే గేట్ల ద్వారా 2,16,520 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 20 వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,643 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.80 అడుగులకు నీటిమట్టం చేరింది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 203.42 టీఎంసీలుగా నీటి నిల్వ నమోదైంది.

# ఎస్ఆర్ఎస్పి నీటిని విడుదల చేయాలి

**- అంబేద్కర్ ఆర్ట్ అసోసియేషన్ సంఘం రాష్ట్ర కోశాధికారి పేరాల వెంకటేష్**

నాగారం జూలై 30. నిజం చెపుతాం వ్యవసాయ సాగు నిమిత్తం ఎస్సారెస్పీ కాలువలోకి నీటిని విడుదల చేయాలని అంబేద్కర్ ఆర్ట్ అసోసియేషన్ సంఘం రాష్ట్ర కోశాధికారి పేరాల వెంకటేష్ బుధవారం ఒక పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. సకాలంలో వర్షాలు రాక వ్యవసాయ సాగు కుంటుపడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.ప్రభుత్వం రైతులను విస్మరించింది అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఎస్సారెస్పీ



నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

# కాంగ్రెస్ హయంలోనే రైతాంగానికి సమృద్ధిగా సాగు జలాలు.

**- ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించే బాధ్యత నాది.**

**- డిండి రిజర్వాయర్ నుండి ఆయకట్టుకు నీటిని విడుదల**

**- చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తా.- శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్**







డిండి జులై 30, నిజంచెపుతాం :డిండి మండల కేంద్రంలోని విఏఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రేషన్ కార్డులనులి అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ డిండి రిజర్వాయర్ నుండి ఆయకట్టుకు సాగునీరు రైతులతో కలిసి విడుదల చేయడం జరిగింది.డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, మోడల్ స్కూల్ మరియు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు పంపిణీ చేసి, కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలోనే ఒక రికార్డు.ఒక దేవరకొండ నియోజకవర్గంలోనే కొత్తగా 11736 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన అంశం.ప్రతి సెంటు గుంటకు సాగునీరు అందిస్తామని అన్నారు.చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గారు అన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది డిండి రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు సకాలంలో సాగు నీటిని అందిస్తున్నామన్నారు. రైతులు సమన్వయంతో వ్యవహరిస్తూ సాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, వ్యవసాయానికి అన్ని విధాలుగా అండగా ఉంటోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద విద్యార్థి అంతర్జాతీయ ప్రమాణాలతో ఉత్తమ విద్య పొందాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం కొనసాగుతుంది.విద్యార్థుల ఆశయాలు, యువత భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పలు విద్యా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంది. రెసిడెన్షియల్ స్కూల్‌లలో డైట్ ఛార్జీలను 40% పెంచి ఉత్తమ పోషణ మెనూను అమలు చేస్తున్నాం.భావ స్వేచ్ఛకు మా ప్రభుత్వం పూర్తి గౌరవం ఇస్తుంది. అభివృద్ధికి విద్యే మార్గం. అంతర్జాతీయ పోటీకి తగినట్లుగా ఇంగ్లీష్ మీడియం విద్యా అవకాశాలను విస్తరిస్తున్నాంయూనివర్సిటీలలో అవసరమైన సదుపాయాల కోసం, ఓపెన్ ఆడిటోరియంలాంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తోంది.విద్యా రంగంలో సమూల మార్పు కోసం మా ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోంది. యువత భవిష్యత్తు వెలుగులు నింపే దిశగా ప్రతి అడుగూ ప్రగతికి చిహ్నంగా మారుతుంది.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రమణారెడ్డి, మండల తాసిల్దార్ శ్రీనివాస్ గౌడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్పీ వెంకన్న, తూము బుచ్చిరెడ్డి, జరుపుల లక్ష్మి జర్పుల లక్ష్మి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు,పోలా వెంకటేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమీది సాయి, మైనుద్దీన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేఖ్ ఉమర్,మహమ్మద్ ఖయ్యూమ్,గుర్రం రాములు, మహమ్మద్ అబ్దుల్ కలీం, మండల విద్యాధికారి గొప్య నాయక్, కేజీవీబి ప్రిన్సిపాల్ లక్ష్మీ రమేష్, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల మరియు పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష, ఆదర్శ కళాశాల పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, ఉపాధ్యాయుడు మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, మరియు నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ అధ్యక్షులు ,మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు,మేకలకు నీలి నాలుక టీకాలు వేయించాలి


**- మండల పశువైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి**



రాజపేట,జూలై 30(నిజంచెపుతాం) గొర్రెలు,మేకలకు నీలి నాలుక టీకాలు వేయించకపోతే నోటి పుండ్లు,జ్వరం వచ్చి నిరసించి చనిపోయే అవకాశం ఉందని రాజాపేట మండలం పశువైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డిఅన్నారు.బేగంపేట గ్రామంలో బుధవారం గొర్రెలు,మేకలకు నీలి నాలుక జబ్బు రాకుండా టీకాలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ..గొర్రెలు,మేకల పెంపకదారులకు నీలి నాలుక జబ్బు మరియు కాలిపుండు జబ్బు వర్షాకాలంలో వచ్చే అవకాశం ఉందని గొర్రెల మేకల పెంపకదారులు కొట్టాల చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా నీరు నిలబడకుండా ఉంచుకోవాలని,సాయంత్రం పూట ఆరున్నర ఏడు గంటల సమయంలో కొట్టాలలో వాయిల్ ఆకుతో గాని వేపాకుతో గాని పొగ పెట్టి నీలి నాలుక జబ్బు రాకుండా చర్యలు తీసుకోవాలిని,ఫ్యాన్లు పెట్టి దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకొని వారానికి ఒకసారి కొట్టాలలో పొడి సున్నం చల్లి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.గొర్రెల, మేకల కాళ్ళు గిట్టలు మరియు నోటి లోపల, నాలుకను పొటాషియం పెర్మంగానేట్ ద్రావణంతో శుభ్రంగా కడిగి పసుపు గ్లిసరైన్, బోరిక్ యాసిడ్ మిక్స్ చేసి మిశ్రమం తయారుచేసి నాలుక మీద నోట్లో భాగమంతా పూతలాగా రాయాలన్నారు, మొత్తం 493 గొర్రెలకు నీలి నాలుక టీకాలు ఇచ్చారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ కే. గోపిరెడ్డి,అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీకాంత్, అటెండర్ తదితరులు ఉన్నారు.

# భర్త మృతి చెందితే.. భార్యకు పెన్షన్.. ఎంపీడీవో

చర్ల జూలై 30(నిజం చెపుతాం) మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చేయూత పెన్షన్ లబ్దిదారులకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు పత్రాలను ఎంపీడీవో కే ఈదయ్య బుధవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెల నుండి పెన్షన్ లబ్ధిదారులు పెన్షన్ తీసుకోనున్నట్లు తెలియజేశారు భర్త మృతి చెందితే వారికి అందే పెన్షన్ భార్య సంధ్యా విధంగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు అవకాశాన్ని పెన్షన్ లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు.



# ఘనంగా సోను సూద్ జన్మదిన వేడుకలు

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ నియోజకవర్గ ప్రతి నిధి జులై 30 ( నిజం చెపుతాం) ప్రముఖ సామాజిక సేవాకర్త డి ఓం ప్రకాష్ గారి ఆధ్వర్యంలో ఘనంగా సోనుసూద్ 52వ జన్మదిన వేడుకలు జరపడం జరిగింది భారతీయ నటుడు చలనచిత్ర నిర్మాత మెడల్ మానవతావాది మరియు పరోపకారి కోవిడ్ సమయంలో అనేకమందిని సహాయం చేసినటువంటి గొప్ప మనసున్న వ్యక్తి సోను సూద్ అని ఓం ప్రకాష్ గారు కొని ఆడారు ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ శ్రీను రమేష్ సుశీల్ కుమార్ పల్లె పాండు తదితరులు పాల్గొన్నారు



# బి ఆర్ యస్ ది దొరలపాలన కాంగ్రెస్ ది ప్రజాపాలన

**- మాటూరుపేటలో జరిగిన స్తానిక సంస్థల ఎన్నికల సన్నాహా సమావేశంలో మల్లు నందిని విక్రమార్క హైలెట్స్**

మధిర,జూలై 30 నిజం చెపుతాం సన్నాహ సమావేశంలో ఆమె మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం ఇది మహిళా ప్రభుత్వం మహిళల కలలను నిజం చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం భట్టి విక్రమార్క ని మధిర నియోజకవర్గ ప్రజలు మంచి మెజారిటీతో గెలిపించారు నియోజకవర్గంలోని అన్ని గ్రామపంచాయతీలను ఏకగ్రీవం చేసే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పైన ఉంది18 నెలలుగా ఎన్నో నిధులు నియోజకవర్గానికి తీసుకొచ్చారు. ఈ అభివృద్ధిరంతా ,ప్రజలకు కార్యకర్తలే తెలియజేయాలి.వంగవీడు గ్రామంలో 600 కోట్లతో లిఫ్ట్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.ఆ లిఫ్ట్ ఇరిగేషన్తో ఎర్రుపాలెం మండలం వరకు పంటలకు సాగునీరు అందుతుంది. ఈ ప్రాజెక్టుతో ప్రతి ఎకరాకు నీటి సౌకర్యం లభిస్తుంది ,మధిర నియోజకవర్గంలో అనేక గ్రామాలకు సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు మంజూరు చేయించారు ,బి ఆర్ఎస్ ప్రభుత్వము 10 సంవత్సరాలలో 7 లక్షల కోట్లు అప్పు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో భట్టి విక్రమార్క ఒడి దుడుగులను ఎదుర్కొంటూ ఆర్థిక మంత్రిగా విజయం సాధిస్తున్నారు. ఆర్థిక మంత్రిగా భట్టి విక్రమార్క రాష్ట్ర అప్పులను తీర్చుకుంటూ, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నారు. భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ మంత్రిగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఒకటవ తారీఖునే



జీతాలను చెల్లిస్తున్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణము, రేషన్ బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే.భట్టి విక్రమార్క అమెరికాలో స్కూల్స్ కంటే అన్ని విధాల మెరుగైన సౌకర్యాలతో ఇంటర్నేషనల్ స్కూల్స్ మన నియోజకవర్గంలో నిర్మిస్తున్నారు. నూటికి నూరు శాతం నియోజకవర్గంలో సర్పంచులను గెలిపించుకునే బాధ్యత మన పైన ఉన్నది. మాటూరు ట్యాంక్ బండుకు 90 లక్షలు,మధిర ట్యాంక్ బండుకు అదనంగా 6 కోట్లను, నియోజకవర్గంలో అనేక లింకు రోడ్లను నిర్మించారుమండల కమిటీ సహకారంతో అన్ని గ్రామ పంచాయతీలను ఎగగ్రీవం చేసుకునే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు పైనే ఉందిలి ఇతర పార్టీల నుండి వచ్చిన వారిని కూడా కలుపుకుంటూ పోవాలి.అందరూ కలిసికట్టుగా పనిచేసుకోవాలి.అందరూ మనవారే.అని ఆమె అన్నారు .ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు కార్యకర్తలు ,ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారులన

# నూతన రేషన్ కార్డులతో పేదలకు ఆర్థికాభివృద్ధికి దోహదం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 30 (నిజం చెపుతాం) ప్రభుత్వం అందజేస్తున్న నూతన రేషన్ కార్డులు పేద ప్రజలకు ఆర్థికంగా ఎదగడానికి సహకరిస్తాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం దస్తురాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డు అనేది అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రామాణిక గుర్తింపు అని అన్నారు. నూతన కార్డుల ద్వారా ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణ మాఫీ, పింఛన్లు, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాల నుంచి పేదలు లబ్ది పొందవచ్చని తెలిపారు. దస్తురాబాద్ మండలానికి 1352 నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని, కుటుంబ సభ్యుల పేర్లను కూడా చేర్చినట్లు పేర్కొన్నారు. గతంలో వివాహితులు, పుట్టినపిల్లలకు కార్డులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఇకపై ఎవరికైనా రేషన్ కార్డు అవసరమైతే ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. మంజూరైన కార్డులను ఇంటి వరకు అధికారులే చేర్చుతారని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల సంక్షేమానికి ప్రభుత్వం



కట్టుబడి ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని, ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రేషన్ కార్డుల ద్వారా పేదలు ప్రభుత్వ పథకాలు పొందుతూ గౌరవప్రదంగా జీవించగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సి పి ఓ జీవరత్నం, మండల ప్రత్యేక అధికారి నాగవర్ధన్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, తహసీల్దార్ విశ్వంబర్, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# లబ్ధి దారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి





**- దిలావర్ పూర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 30(నిజం చెపుతాం)దిలావర్ పూర్ మండల కేంద్రంలో మండలానికి చెందిన 12 గ్రామ పంచాయతీలకు చెందిన 588 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డు లేని అర్హులందరూ రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నా కళ్యాణి, నాయకులు రావుల రాంనాథ్,తాజా మాజీ జడ్పీటీసీ తక్కల రమణ రెడ్డి, నాయకులు ముత్యం రెడ్డి, చంద్రకాంత్, వీరేష్, శైలేష్, విక్రమ్, మధుకర్, మల్లేష్, అచ్యుత్ రావ్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.దిలావర్ పూర్ మండల కేంద్రంలో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించే పి హెచ్ సి హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాజా మాజీ జడ్పీటీసీ తక్కల రమణ రెడ్డి, నాయకులు ముత్యం రెడ్డి, చంద్రకాంత్ వీరేష్, శైలేష్ తో పాటు మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి....**

దిలావర్ పూర్ మండలం సిర్గాపూర్ ఎక్స్ రోడ్ నుండి కాల్వ నరసింహస్వామి ఆలయం వరకు (వయా కాల్వ తండా), రూ. 1.91 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంనాథ్, తాజా మాజీ జడ్పీటీసీ తక్కల రమణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యం చంద్రకాంత్, మండల నాయకులు మెర్వాన్,రమణ, రవి, శంకర్ రెడ్డి, డాక్టర్ రమణ, చరణ్ సింగ్ సాయేందర్, శ్రీను, టికాజీ, శివాజీ, సురేష్, శంకర్, సాగర్, సాయన్న, సీతారాం తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజం కోసం కృషి చేద్దాం

**- చట్టాల పై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలి**
**- నిమ్న జాతులను కించపరిస్తూ చట్టపరమైన చర్యలు**
**- ప్రతి నెల సివిల్ రైట్స్ డే నిర్వహించాలి**
**- డివిఏంసీ మెంబెర్ శశికాంత్**

తలమడుగు జులై 29( నిజం చెపుతాం ప్రతినిధి ): రాజ్యాంగ ఫలాలు అందరికీ సమానంగా అందాలని అసమానతలు తొలగించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని జిల్లా యస్సి ఎస్టీ అట్రాసిటీ మరియు విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శశికాంత్ అన్నారు బుధవారం సుంకిడి గ్రామం లో మండల అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవానికి ముఖ్య అతిథి గా హాజరు అయ్యారు ఈ సందర్బంగా శశికాంత్ మాట్లాడుతూ సమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పొందాలని ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడం తో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని నిమ్న జాతుల వారిని కించపరిస్తే చర్యలు చెయ్యరాదని అలా చేస్తే చట్టప్రకారం శిక్ష పడుతుందన్నారు అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రతి



ఒక్కరూ కృషి చేయాలని వివక్ష లేకుండా ప్రజలందరూ కలిసిమెలిసి జీవించాలని అలాగే దళిత, గిరిజన కుటుంబాలు ఉన్నత విద్యను అభ్యసించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు కుల బహిష్కరణలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించొద్దని సూచించారు అధికారులు ప్రతి నెలాఖరులో గ్రామాల్లో సివిల్స్ రైట్స్ డే కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమం లో తహసీల్దార్ రాజ్ మోహన్ ఎంపీడీఓ శంకర్ మాజీ ఎంపీటీసీ వెంకట్ యాదవ్ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మంచిర్యాల జిల్లా కేంద్రంలో దారుణం

**- కళాశాల భవనం పై నుంచి అనుమానాస్పద స్థితిలో పడి ఇంటర్ సెకండ్ ఇయర్ చువుతున్న లక్షెట్టి పేటకు చెందిన కొత్తపల్లి సహస్ర అనే విద్యార్థిని మృతి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 30 (నిజం చెపుతాం)చికిత్స కోసం మంచిర్యాల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అత్యవసర మెరుగైన చికిత్స కోసం హైదారాబాద్ తరలించగా మార్గ మధ్యలో మృత్తిగుట్టు చప్పుడు కాకుండా సమస్యను సద్దు మనిచేందుకుయాజమాన్యం యత్నంమిమ్స్ కళాశాల యాజమాన్యం పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు, పలు విద్యార్థి సంఘాలు నాయకులువిద్యార్థి మృతి పై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించిమిమ్స్ కళాశాల గుర్తింపును రద్దు చేసి, అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న



యాజమాన్యంపై చట్ట పరమైన చర్యలుతీసుకోవాలని మృతురాలు కుటుంబానికి న్యాయం చేయాలని డి.ఎస్.పిధర్మ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా తరుపున డిమాండ్ చేస్తున్నామ రాకేష్ రేగుంట డి.ఎస్.పి చెన్నూర్ నియోజకవర్గ నాయకులు తెలిపారు

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 30 (నిజం చెపుతాం)అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం ఖానాపూర్ మండలంలోని సత్తెనపెల్లి గ్రామ రైతు వేదికలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులు పేదలకు వరంగా మారాయన్నారు. ఖానాపూర్ మండలంలో మొత్తం 1,669 కొత్త కార్డులు జారీ చేయడంతో పాటు 2,532 కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం జరిగింది. వచ్చే నెల నుంచే లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఇంకా అర్హులైన వారు మిగిలి ఉంటే, వారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో మొత్తం 4201 కొత్త కార్డులు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గత పదేళ్లుగా కొత్త కార్డుల మంజూరుల్లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. పెన్షన్లు, రైతు రుణమాఫీ, యువకిరణాలు వంటి పథకాలు కార్డుల లేకపోవడంతో అర్హులకు మంజూరు కాలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహాలక్ష్మి ఫ్రీ బస్సు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, రూ.500కి గ్యాస్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను




విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కడెం ప్రాజెక్టు మారమ్మత్తులకు 9కోట్ల 40 లక్షలు, సదర్మాట్ కెనాల్ మరమ్మతులకు రూ.39 లక్షలు, ఖానాపూర్ పట్టణానికి త్రాగునీటి సదుపాయం కోసం అమృత్ పథకం కింద రూ.20 లక్షలతో పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం కలెక్టర్, శాసనసభ్యులు కలిసి మహిళలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇందిరా మహిళ పథకం కింద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్, వైస్ చైర్మన్అ మాజీద్, పి ఏ సి ఎస్ చైర్మన్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఎస్ఓ రాజేందర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో సునీతతో పాటు పలువురు అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి యూనియన్లుపలువురు నాయకులు చేరికలు

హుజూర్ నగర్ జులై 30 నిజం చెపుతాం న్యూస్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ సమక్షంలో వారి నివాసంలో పలువురు ఐ ఎన్ టి యు సిలో చేరికహుజుర్ నగర్ పట్టణంఐ యాం టి యు సిఅనుబంధ పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ లో సిఐటియు పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు బైరు బాలయ్య తోపాటు పలువురు చేరిన సందర్భంగా నాగన్న గౌడ్ మాట్లాడుతూఐ ఎన్ టి యు సి బలోపేతానికి కృషి చెయ్యాలని అన్నారు. కార్మికుల హక్కుల కోసం ఐఎన్టియుసి నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. కార్మికుల శ్రేయస్సు కోసం మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్మికుల వెన్నంటే ఉంటారని నాగన్న గౌడ్ తెలిపారు ఈకార్యక్రమంలో ఐ యాన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్యబ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి ఐ ఎన్ టి యు సి మండల




అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్. పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య.. యూనియన్ ప్రధాన కార్యదర్శి మేకపోతుల వీరబాబు గౌడ్.. యూనియన్ నాయకులు సోమగాని బాలక్రిష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఆన్లైన్ సెంటర్లతో భారీగా మోసపోతున్న యువత!!

జన్నారం,జులై 30,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఇషిక ట్రైనింగ్ సెంటర్ మరియు ప్లేస్మెంట్ చేసే మోసాల నుండి జాగ్రత్తగా ఉండండి.ఇషిక ట్రైనింగ్ సెంటర్ మరియు ప్లేస్మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ పంచేర్పుల రఘువర్మ కొన్ని స్కూళ్లతో భాగస్వామ్యం అయ్యికూడా భాగస్వామ్యం కాలేదు అని అబద్ధాలు చెబుతున్నాడు 21/6/2025 న కొన్ని ప్రైవేట్ పాఠశాలలతో భాగస్వామ్యమై కలిసి పని చేస్తున్నాం అని ప్రకటించి సోషల్ మీడియాలో, వాట్సాప్ లో పోస్టులు చేసి ఇప్పుడు చేయలేదు అని మాట మారుస్తున్నాడుఉచితంగా ట్రైనింగ్ ఇస్తామని స్కూల్లో డబ్బులు వసూలు చేస్తున్నాడు.ఫోన్లు హ్యాక్ చేయడం డాటా హ్యాక్ చేయడం వంటివి చేస్తున్నాడుఇది ప్రశ్నించిన వారి పైన బెదిరింపులకు గురి చేస్తున్నాడు.కాబట్టి ఇషిక ట్రైనింగ్ సెంటర్ వద్ద ఎవరు మోసపోకూడదని కోరుతున్నాం.నిరుపేద యువతకు ఉపాధి కల్పించడమే మా సంస్థ యొక్క లక్ష్యం అని చెప్తూ ఎంతో మంది దగ్గర ఉద్యోగం ఇపిస్తాము అని చెప్పి డబ్బులు వసూలు చేసి జాబ్ ఇవ్వకపోగా, బాధితులపై కొందరి రాజకీయ అండ చూసుకొని కేసులు పెట్టిస్తున్నాడు,ఇలాంటి వాళ్లకు మొదటగా సపోర్ట్ చేసే వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకొని, పంచర్పుల రఘువర్మ అనే వ్యక్తి పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని మంచిర్యాల జిల్లాలోని ఉన్నతాధికారులు దీనిపై తక్షణమే విద్యాశాఖ డీఈఓ నష్టపోయిన విద్యార్థులకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ , ఎంఈఓ , మండల తహసీల్దార్ ఉన్నత అధికారులు అందరూ కలిసి వారికి న్యాయం జరిగేలా చూడాలని నష్టపోయిన విద్యార్థుల తల్లిదండ్రులు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ జిల్లా అత్యవసర సమావేశాన్ని రేపు జయప్రదం చేయండి,,

ఇచ్చోడ జులై 30,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఎమ్మార్పీఎస్ ,విహెచ్పిఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు ఆగస్టు 4న,జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్ లో జరగబోవు వికలాంగుల ఆసరా, చేయుత పెన్షన్ దారుల సన్నాహక గర్జన సభకు ముఖ్య అతిథిగా వస్తున్నారు. కావున ఆ సభను జయప్రదం చేయడం కోసంరేపు అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక కొమరం భీమ్ చౌరస్తా సమీపంలో



ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం ఉంటుంది కావున రేపు అందరూ కూడా మధ్యాహ్నం 12 గంటలకు తరలిరావాలని పిలుపునిస్తున్నాము..ఈ సందర్భంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్, మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు బర్కుంట సుభాష్ మాదిగ, వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి ప్రేమ్ రాజ్ ప్రకటన విడుదల చేశారు.

# ప్రజాస్వామ్యంలో మీడియా ది కీలక పాత్ర

**- తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు**


నాగారం జులై 30.నిజం చెపుతాంప్రజాస్వామ్య నిర్మాణంలో మీడియా నాలుగవ స్తంభంగా ఉండి తమ పాత్రను పోషించడం గొప్ప విషయమని,ప్రభుత్వానికి ప్రజలకు మధ్య విలేకరులు వారధిగా పనిచేస్తున్నారని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. ఈ నెల12వ తేదీన హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర రెండవ మహాసభ కరపత్రాలను,వాల్ పోస్టర్ బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సామేల్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం మెరుగైన సమాజం కోసం పరితపించే జర్నలిస్టుల నూతన దారులను వెతుకుతూ దేశ పురోగతిలో పాత్ర ఎంతో కీలకంగా ఉందన్నారు. తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి గీటు రాయిగా పోరాటాలు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మండలాల



మాదిగ జర్నలిస్టులు,డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, కందుకూరి లక్ష్మయ్య,పీఎంజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడియం నాగయ్య, రాష్ట్ర నాయకులు చింత ప్రవీణ్,కొండగడుపుల లక్ష్మణ్,ఎల్లయ్య,వెంకన్న, లక్ష్మణ్,జానీ ప్రసాద్, సంపతి నరసయ్య,రాం కుమార్,వంగాల దానియేల్,జుమ్మిలాల్ నాయక్,పత్తెపురం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# టీ ఎస్ ఆర్ టి సి బస్సులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి

**- నల్గొండ డిపో మేనేజర్ శ్రీనాథ్**



నకిరేకల్ జులై 30 ( నిజం చెపుతాం) బుధవారం శాలిగౌరారం మండల పరిధిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నల్గొండ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం శ్రీనాథ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రయాణికుల సౌకర్యార్థం నడిపిస్తున్న ఆర్ టి సి బస్సులను సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ శాలిగౌరారం రూట్ లో నడిపిస్తున్న ఉప్పల్ ఎక్స్ రోడ్డు బస్సును,విద్యార్థుల సౌకర్యం కొరకు వేసిన నకిరేకల్-అమ్మనబోల్, నకిరేకల్ - చిత్తలూరు-గురజాల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రయాణికులు అందరు ఆర్ టి సి బస్సులను ఆదరిస్తే ఆర్ టి సి కి ఆదాయం వస్తే నకిరేకల్ -శాలిగౌరారం రూట్ లో మరిన్ని బస్సులు నడిపిస్తామన్నారు.మోడల్ స్కూల్ విద్యార్థుల సౌకర్యం కొరకు నార్కెట్పల్లి డిపో బస్సును నేటి నుంచి అమ్మనబోల్,గురజాల, శాలిగౌరారం మీదుగా నకిరేకల్ కు బస్సును నడిపిస్తున్నట్లు అయన తెలిపారు. ఈ బస్సు అమ్మనబోల్ లో ఉదయం 8 గంటలకు బయలుదేరి విద్యార్థులను తీసుకొని ఉదయం 9-15 కు నకిరేకల్ చేరుకుంటుందని అన్నారు. తిరిగి నకిరేకల్ లో సాయంత్రం 3-50 కి బయలుదేరి వల్లాల, శాలిగౌరారం, గురజాల మీదుగా అమ్మనబోల్ కు చేరుకుంటుందని డి ఎం శ్రీనాథ్ తెలిపారు.

# కనిపించని మాడ్గుల మండల ప్రత్యేక అధికారి



మాడ్గుల జులై 30 నిజం చెపుతాం):మాడ్గుల మండలానికి ప్రత్యేక అధికారిగా నియమించిన ఉద్యోగి నెలల తరబడి మండలంలో కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో గ్రామ స్థాయిలో,మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమిస్తే మాడ్గుల మండల ప్రత్యేక అధికారి జాడే లేదని అధికారులు ప్రజల సౌకర్యాలు తీర్చడంలో విఫలమై, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మండల ప్రజలు, రైతులు వివిధ సమస్యలతో పడుతున్న ఇబ్బందులపై ఇటీవల వివిధ శాఖల అధికారులపై వివిధ పత్రికల్లో అభియోగ కథనాలు ప్రచురితమైనా అడిగే నాధుడే లేరు అనే ధీమాతో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులపై,చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక అధికారుల నిఘా లేక విధి నిర్వహణలో పొరపాట్లను సవరించుకోలేక, మాకెవరు అడ్డు అంటూ వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకునే వారు కరువయ్యారని ఆయన అన్నారు.ఇప్పటికైనా మండల ప్రత్యేక అధికారి చొరవ తీసుకుని మండల స్థాయి అధికారులపై వచ్చిన అభియోగాలను పై అధికారుల దృష్టికి తీసుకుపోయి ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎరువులు అధిక ధరలకు అమ్మితే చర్యలు





**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 30 (నిజం చెపుతాం)బుధవారం ఖిల్లా ఘనపూర్ మండలకేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణల్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.దుకాణాల బయట రాసిపెట్టిన ఎరువు నిలువలను షాపు, గోదాములో ఉన్న నిలువలను పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో ఎరువుల బస్తాల్ని ఎంఆర్పీ ధరల కన్నా అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని అన్నారు. ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ధరలను పర్యవేక్షించాలని కలెక్టర్ వ్యవసాయధికారికి సూచించారు. రైతులకు అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు ఇవ్వాలని, అవసరానికి మించి ఎరువులు ఇచ్చి లేదా కృత్రిమ కొరత సృష్టిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు.అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఎపి, యూరియా, జిప్సం వంటి ఎరువుల నిల్వలను పరిశీలించారు. అమ్మిన ప్రతి ఎరువు బస్తా పూర్తి వివరాలు రికార్డులో ఎంట్రీ చేయాలన్నారు.

# ముక్త్యాల బ్రాంచ్ మేజర్ కాలువకు తక్షణమే సాగునీటిని విడుదల చేయాలి

హుజూర్ నగర్ జులై 30 నిజం చెపుతాం న్యూస్ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్లి ఆధ్వర్యంలో ముక్త్యాల బ్రాంచ్ మేజర్ కెనాల్ ఆయకట్టు ప్రాంతానికి సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవోకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు ప్రాంతమైనటువంటి హుజూర్ నగర్ కు రబీ సీజన్ ప్రారంభమై సుమారుగా రెండు నెలలు గడుస్తున్నప్పటికీ కూడా కాలువ నీటిని విడుదల చేయకపోవడం చాలా దురదృష్టకరమని తెలిపారు. దీనివలన రైతులు కొంచెం మంది నార్లు పోయాల వద్దా అనే సందిగ్ధంలో పడిపోయి కొంచెం మంది రైతులేమో నార్లు పోసుకొని పోసుకున్నటువంటి నార్లు ఎండిపోయి చాలా నష్టపోతున్నారు అని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి సొంత నియోజకవర్గానికి నీళ్లు విడుదల చేయకపోవడం చాలా బాధాకరమని ఈ ప్రాంత ప్రజలు మిమ్మల్ని గెలిపించడమే వీరు చేసుకున్న పాపమా అని ప్రశ్నించారు అలాగే ఈ ప్రాంతాన్ని దాటి ఖమ్మం జిల్లాకు మాత్రం అక్కడున్నటువంటి మంత్రులు నీటిని తీసుకువెళ్లడం దేనికి సంకేతం అని విమర్శించారు. అదేవిధంగా గత వేసవి కాలం మొత్తం కూడా ఖాళీగా ఉండి ఇప్పుడు రైతులు పనులు ప్రారంభించే సమయంలో కాలువలు మరమ్మత్తుల పేరుతో సాగునీటి విడుదలను జాప్యం చేయడం తగదు అని అలాగే హడావుడిగా



చేస్తున్నటువంటి కాలువ కాంక్రీట్ పనులు కూడా చాలా నాసిరకంగా ఉన్నాయని, తక్షణమే ఆ పనులను ఆపివేయాలని, నాసిరకమైన పనులు చేస్తూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్న కాంట్రాక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్డీవో మరియు ఈ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి స్థానిక ఎమ్మెల్యే మరియు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఈ విషయాన్ని కలుగజేసుకొని తక్షణమే కాంక్రీట్ పనులను ఆపి రైతులకు సాగునీటిని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి ఉపాధ్యక్షుడు విజయగుండా నాగరాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్

వలిగొండ జూలై 30 (నిజం చెపుతాం) మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కందుల శివాజీ ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ప్రమాదవశాత్తు కంపెనీలో గ్యాస్ లీకేజీ అయి పేలడం వలన శివాజీ శరీరం కాలి గాయాలవ్వడం వలన రామంతపూర్ లో మ్యాట్రిక్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని డాక్టర్లతో మాట్లాడి సహాయంగా ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సమాచారం తెలిసిన వెంటనే ఏజేఆర్ టీం సభ్యులని హాస్పిటల్ కి పంపించి అతని కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.వా



# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 30 (నిజం చెపుతాం)ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు సమయానికి విధులలో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.పీహెచ్ సి లో ఈడిడి రిజిస్టర్ పరిశీలించిన కలెక్టర్ ప్రసవాలపై ఆరా తీశారు. గర్భిణీలకు పౌష్టికహారాంపై అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణుల ఎ. ఎన్.సి పరీక్షలు సకాలంలో నిర్వహించి సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ముందు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ఎంపీడీవోకు సూచించారు.జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలతో వచ్చే రోగులకు తప్పనిసరిగా రక్త పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా వంటివి పాజిటివ్ రిపోర్టు వస్తే ఎలిజా పరీక్షలకు టి హబ్ కు రక్త నమూనా పంపించాలని ఆదేశించారు.పాము, కుక్క కాటుకు సంబంధించిన వ్యాక్సిన్ మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వైద్యులు సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం ఖిల్లాఘనపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూభారతి రెవెన్యూ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, తహసిల్దార్ సుగుణ, ఎంపీడీవో, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.వా

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కుప్పకూలిన డ్రైనేజ్

జడ్చర్ల జులై 30, (నిజం చెపుతాం) జడ్చర్ల మండల పరిధిలోని సాయి నగర్ కాలనీ ఫేస్ 3లో సీసీ రోడ్డు వేయించారు కాంట్రాక్టర్ ఎవరో కానీ డబ్బులు మిగులుతాయని పూర్తిగా నాసిరకంతో రోడ్డును వేశారు అలా వేసిన రోడ్డుపై నిన్న రాత్రి ఇనుప సీకుల లారీ వెళ్లడంతో డ్రైనేజీ స్లాబ్ కూలిపోయింది దాని నుంచి వచ్చే దుర్వాసన వల్ల ఇబ్బందులు పడుతున్నామని రోడ్డు పక్కనే ఉన్న షాప్ వారు చెప్తున్నారు . పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహించడంతో కుప్పకూలిందని కాలనీవాసులు చెబుతున్నారు ఇకనైనా డ్రైనేజీ మీద రోడ్డు మంచిగా వేయాలని అధికారులకు వేడుకుంటున్నారు. దీంతో డ్రైనేజీ . పనులను త్వరగా పూర్తిచేసేలా కాంట్రాక్టర్కు ఆదేశాలు ఇవ్వాలని కాలనీవాసులు కోరుతున్నారు




# స్టెనో-టైపిస్టు ఉద్యోగ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్, జూలై.30, టౌన్ రిపోర్టర్( నిజం న్యూస్ )జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ నందు ఖాళీగా ఉన్న (1) స్టెనో-టైపిస్టు ఉద్యోగానికి శాశ్వత ప్రాతిపదికన నియామించడానికి నోటిఫికేషన్ విడుదల చేయనైనదని ఇట్టి పోస్టుకు ఈనెల 30 వ తేదీ నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమై ఆగస్టు నెల 13వ తేదీ వరకు స్వీకరించబడునని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ మహమ్మద్ అబ్దుల్ రఫీ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు డిగ్రీ, షార్ట్ హాండ్ హయ్యర్ 120 వర్డ్స్ పి. ఎం . మరియు టైప్ హయ్యర్ గ్రేడ్ అర్హతలు ఉండవలెనని, దరఖాస్తుల ప్రక్రియ పూర్తయిన తర్వాత నియామక పరీక్ష తేదీ ప్రకటించబడునని అన్నారు. దరఖాస్తులను పోస్ట్ ద్వారా మరియు కొరియర్ ద్వారా మాత్రమే స్వీకరించ బడునని, ఈ నియామకానికి సంబందించిన పూర్తి వివరాలకు ఈ-కోర్ట్స్ వెబ్సైట్ మహబూబాబాద్ నందు సంప్రదించగలరన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కేజీబీవి అభివృద్ధి పనులను పటిష్టంగా చేపట్టాలి..

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



రామగుండం జూలై 30, (నిజం న్యూస్)అంతర్గాం మండలం ఎల్లంపల్లి కేజీబీవీ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్కేజీబీవి అభివృద్ధి పనులను పటిష్టంగా చేపట్టాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీ లోని డార్మెంటరీ,బాలికల టాయిలెట్స్,కిచెన్ రూమ్ తరగతి గదులను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కేజీబీవీ లో డ్రైనేజీ లైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. కేజీబీవీ కు రెండు వైపులా హై మాస్ లైట్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పి.ఆర్. డీఈ అప్పల్ నాయుడు, ఏఈ రాజ్ కుమార్,కేజీబీవీ ఎస్.ఓ.కల్పన,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్ ఏర్పాటుకు హామీ ఇచ్చిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



జడ్చర్ల జులై 30, (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో బైపాస్ ఏర్పాటు చేయాలని మహబూబ్ నగర్ ఎంపి డి కె అరుణతో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , జడ్చర్ల ఎమ్మెల్యే జనుపల్లి అనిరుధ్ రెడ్డి కేంద్ర రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కరీని న్యూ డిల్లీ లోని వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం మహబూబ్ నగర్, జడ్చర్ల లలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, జడ్చర్ల బైపాస్ పూర్తి అయితే ఈ రెండు నగరాలలో ట్రాఫిక్ సమస్యలు తొలిగి పోతాయని రెండు నగరాలు అభివృద్ధి చెందడాని ఎక్కువ అవకాశం ఉంటుందని వారు కేంద్ర మంత్రికి వివరించారు. వెంటనే ఆయన సానుకూలంగా స్పందించి వచ్చే బడ్జెట్ లో కేటాయింపులు చేయిస్తామని హామి ఇచ్చారని , జోన్ స్టడీ చేసి డిపిఆర్ ( డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ )తయారు చేయాలని సూచించారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కరీ కి కృతజ్ఞతలు తెలియజేజేస్తున్నమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే తెలిపారు.ం

# ఉపాధి హామీ డబ్బులు కాజేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

**- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జులై 30: సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ చిట్యాల మండలం గుంటూరుపల్లి గ్రామ పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులలో 40 లక్షల రూపాయల వరకు అవినీతి జరిగిందని సోషల్ ఆడిట్లో తేల్చడం జరిగిందని అన్నారు. దీనికి సంబంధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ మండల అధికారి స్థానిక పంచాయతీ కార్యదర్శి పూర్తి బాధ్యత వహిస్తూ ఎవరైతే అవినీతికి పాలు పడ్డారో వారి నుండి డబ్బులు రికవరీ చేసి వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ఉపాధి హామీ పనులు ఆ గ్రామంలో ఎక్కడెక్కడ జరిగినవో సమగ్రమైన విచారణ చేసి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని పూర్తిస్థాయిలో విచారణ చేసి అక్రమానికి పాల్పడిన ఎవరైనా వారి మీద తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని నిరుపేద ప్రజలకు అండగా నిలబడి వారు కష్టపడి పని చేసిన వారికి వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలి అని అన్నారు. సమగ్ర విచారణ జరగకపోతే చర్యలుతీసుకోకపోతే ఆ గ్రామ ప్రజలను సమీకరించి ఆందోళనకు సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసా జిల్లా కార్యదర్శి శిలపాక నరేష్, రాజు పాల్గొన్నారు.

# సింగరేణి లో సాధారణ మరణాలకు 25 లక్షల వరకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

రామగుండం జులై 30, (నిజం న్యూస్) యాజమాన్యం కు లేఖ రాసిన గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్.సింగరేణి లో మైన్ / రోడ్ మరియు ఇతర ప్రమాదాలలో మరణించిన కార్మికులకు ఏఐటియుసి విజ్ఞప్తి మేరకు సింగరేణి యాజమాన్యం కోటి నుండి కోటి 25 లక్షల వరకు బ్యాంకులతో అగ్రిమెంట్ చేసి చెల్లిస్తున్న విషయం కార్మికుల కు తెలిసిందే! కానీ సాధారణ మరణాలు,వివిధ జబ్బుల కారణాల వలన సంవత్సరానికి సుమారు 200 మంది వరకు మరణిస్తున్నారని యాజమాన్యం లెక్కలు చెబుతున్నాయని వారి కుటుంబాలకు కూడా ఆర్థిక ప్రయోజనం ఇప్పించాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి యూనియన్ యాజమాన్యంతో మాట్లాడి సాధారణ లేక ఇతర కారణాలతో మరణించినవారి కుటుంబాలకు 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సింగరేణి యాజమాన్యం కు లేఖ రాసి దీనిపై యాజమాన్యంతో చర్చించుచున్నాము. యాజమాన్యం బ్యాంకులతో మాట్లాడగా పంజాబ్ నేషనల్/ ఎస్ బి ఐ బ్యాంకుల కాకుండా ఇతర బ్యాంకులతో చర్చిస్తుంది. ఏఐటీయూసీ యూనియన్ ఇన్సూరెన్స్ కంపెనీలతో కూడ చర్చించి సాధారణ / ఏదేని జబ్బుల ద్వారా..మరణించిన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడానికి ప్రయత్నం చేస్తుందని, ఈ ప్రయత్నం త్వరలో ఫలిస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు.

# నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలి.



తొర్రూరు జూలై30(నిజం చెప్పుతాం) డివిజన్ కేంద్రమైన తొర్రూరులో కస్తూర్బా గాంధీ స్కూల్ లోని నాన్ టీచింగ్ అదనపు సిబ్బందిని వెంటనే నియమించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. కనీసం వేతనం 26000 ఇవ్వాలని జూలై 31న జిల్లా కేంద్రాలలో జరుగు ప్రదర్శన ధర్నాను జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా కస్తూర్బా గాంధీ స్కూల్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూర్లో కస్తూరిబా గాంధీ స్కూల్లో 200 మంది విద్యార్థులకు నూతన మెనూ అమలు చేయాలంటే అదనపు వర్కర్ కావాలని అన్నారు. కస్తూరిబా గాంధీ స్కూల్లో నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయక అనేక సంవత్సరాలు గడిచిందని అన్నారు. స్కూల్ అఫ్ డైరెక్టర్ రేట్లో జిల్లాలలో అవసరాలను బట్టి పోస్టులను భర్తీ చేసుకోవచ్చు అని చెబుతుంటే జిల్లా కలెక్టర్,డీఈవో,డిటిసిడబ్ల్యూ లు మాత్రం స్పందించడం లేదని ఆలోచించారు. నాన్ టీచింగ్ సిబ్బంది పని ఒత్తిడితో ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని, అనేకమంది పనులు మానుకుంటున్నారని రవి ఆవేదన వ్యక్తం చేశారు. వారి వేతనాలు జీవో నెంబర్ 60 ప్రకారం ఇవ్వాలని రవి డిమాండ్ చేశారు. 2016లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇచ్చిన తీర్పును నేటి ప్రభుత్వాలు ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై జూలై 31న జిల్లా కేంద్రంలోని ప్రదర్శన ధర్నా జయప్రదం చేయాలని అన్నారు. అనంతరం టియుసిఐ రాష్ట్ర కమిటీ నిర్ధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ధరావత్ విమల, విజయ, లక్ష్మి,వెంకటమ్మ, యకమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





రామగుండం జూలై 30, (నిజం న్యూస్) గోదావరిఖని: గౌతమి నగర్‌లోని కే.సి. పుల్లయ్య విద్యాలయ పాఠశాల ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ…"ఈ తరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలని" ఆకాంక్షించారు. క్రీడలతో శారీరక ఆరోగ్యం,మానసిక స్థైర్యం పెరుగుతాయని, క్రీడలు పోటీతత్వాన్ని పెంపొందించేలా చేస్తాయని పేర్కొన్నారు. పాఠశాల నిర్వహకులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే,మంచి భవిష్యత్తు కోసం విద్యార్థులకు శ్రద్ధగా విద్యను అందించాలని, మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో.. పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిజాం చెరువు వద్ద స్మశాన వాటికను వెంటనే నిర్మించాలి



- నేడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం మహబూబాబాద్, జుల్కై,30, టౌన్ రిపోర్టర్, ( నిజాం న్యూస్ )సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మరియు 27వ వార్డు శాఖ కార్యదర్శి వెలుగు శ్రావణ్ కుమార్లు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పాత బజార్ బస్టాండు ,హనుమంతునిగడ్డ ,బెస్త బజారు, రజక బజారు ప్రాంత ప్రజలకు అవసరంగా ఉన్నటువంటి నిజాం చెరువు స్మశాన వాటికను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు, దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే దుఃఖ సంద్రంలో ఉన్న కుటుంబం అంత్యక్రియలు పెద్ద సమస్యగా మారాయని గతంలో స్థానిక ప్రజల డిమాండ్ మేరకు రెవెన్యూ అధికారులు 10 గుంటల భూమిని కేటాయించి మున్సిపల్ అధికారులకు అప్పగించారని ఆ తరువాత మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ గారు శంకుస్థాపన చేసి శిలాఫలకం వేసి30 లక్షల నిధులు మంజూరు చేశామని ప్రజలను మభ్య పెట్టారని నేటికీ ఆ కార్యాచరణ రూపు దాల్చలేదని క్రమంగా స్మశాన వాటిక స్థలం కబ్జాకు గురవుతుందని దీనిని కాపాడవలసిన అవసరం మున్సిపల్ అధికారులకు ఉందని తెలియజేశారు వెంటనే దాని పూర్వపరాలు పరిశీలించి స్మశాన వాటిక నిర్మాణం చేపట్టాలని , లేనిచో అన్ని కుల సంఘాలను కలుపుకొని వెళ్లి సమస్యను పరిష్కారం దిశగా ఉద్యమిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు రేశ పల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, ఆబోతు అశోక్ యాదవ్, జలగం ప్రవీణ్ ,గోపు దుర్గాప్రసాద్, పులిగుజ్జయిలయ్య, పుచ్చ బాలకృష్ణ, జూలకంటి వేణు , కాడ పోయిన రంజిత్ ,మారబోయిన నరసయ్య, అక్కినపల్లి శ్రీధర్, పులిగుజ్జ నవీన్, భాధావత్ రాంప్రసాద్ , వికాస్, డోనికేని రమేష్, శారద, బోళ్ల భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ క్రీడల్లో సత్తా చాటిన మైనారిటీ విద్యార్థులు



తొర్రూరు జూలై30(నిజం చెప్పుతాం) జాతీయ స్థాయి క్రీడల్లో స్థానిక మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. తాజాగా ఢిల్లీ, మధ్యప్రదేశ్, నల్గొండ ప్రాంతాల్లో జాతీయస్థాయి హాకీ, షూటింగ్ బాల్, గాట్క క్రీడలు నిర్వహించారు.అండర్ %-%17 విభాగంలో పాఠశాలకు చెందిన బి నందిని%-%హాకీ, ఎం. నందిని, డి. అక్షయ, బి. దీక్ష%-%షూటింగ్ బాల్, జి. పల్లవి ఎండి. సమ్రీన్%-%గాట్క జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. తాజాగా హైదరాబాదులోని జింఖానా మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో మైనారిటీ గురుకులాల ఉపాధ్యక్షులు మహ్మద్ ఫహీముద్దీన్ ఖురేషి, సెక్రెటరీ షఫీ ఉల్లాలు పాఠశాల విద్యార్థులను సత్కరించారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ పసునూరి వనజ విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... జాతీయ స్థాయి పోటీల్లో పాఠశాల విద్యార్థినిలు ప్రతిభ కనబరచడం సంతోషంగా ఉందన్నారు. మైనార్టీ గురుకులాల్లో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొనేలా శిక్షణ అందించిన కళాశాల పిడి ఉమ, పాఠశాల పిఈటి కళ్యాణిలను ప్రిన్సిపాల్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్లు నజియా తహసీన్, నుస్రత్ కౌసర్, సునీత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సమయానికి బస్సు సౌకర్యం

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ**




ములుగు జిల్లా ప్రతినిధి జూలై 30(నిజం చెపుతాంఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జూనియర్ కళాశాల లో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుంటూ ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవితేజ మాట్లాడుతూ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో డిగ్రీ, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు తుపాకులగూడెం నుండి ఏటూర్ నాగారం మండల కేంద్రం వరకు సమయానికి బస్సు రావడం లేదని మాలమూల ప్రాంతం నుంచి గ్రామంలో మంగపేట ,వాజేడు, వెంకటాపురం , తాడ్వాయి మండలాల్లో బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ఏటూరు నాగారం వచ్చి చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు క్లాసులు కూడా సమయానికి అందకపోవడం ఒక్కొక సందర్భంలో ఉదయం పూట టిఫిన్ భోజనం తినలేనటువంటి పరిస్థితి విద్యార్థులకు ఇలా అయితే విద్యార్థులు మానసికంగా అనారోగ్యానికి గురవుతారని ఈ సందర్భంగా వారు అన్నారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే జూనియర్ కాలేజీ విద్యార్థులకు డిగ్రీ విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక ఇబ్బంది పడుతున్నారు మధ్యాహ్న భోజనం త్రాగునీరు అమలు చేయాలని పేద మధ్య తరగతి కుటుంబాల నుంచి ఉన్నత చదువులు చదువుకునేందుకు డిగ్రీ కళాశాలకు, ఐటిఐ ,జూనియర్ కళాశాలకు, హైస్కూల్ కు వచ్చే విద్యార్థులకు సమయానికి బస్సు లేకపోతే ఉన్నత చదువులు ఏ విధంగా చదువుకుంటారు ఎగ్జామ్స్ ఏ విధంగా రాస్తారని వారు మండిపడ్డారు అదే విధంగా కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు లివిస్సీ, బీసీ ఎస్ఎంఎస్ కాస్పొటిక్ హాస్టల్లో ఏర్పాటు చేయాలని వారు అన్నారు ఇలా అయితే విద్యార్థులకు అప్ అండ్ డౌన్ చేసే క్రమంలో అలసిపోవడం ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొంటదని ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు హాస్టల్లో తక్షణమే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఉన్నతాధికారులు ఐటిడి అధికారులు విద్యార్థుల సమస్యలు పై స్పందించాలి లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు నర్సింగరావు, రాకేష్ ,స్వామి ,ధనుష్ పాల్గొన్నారుసౌకర్యం

# మద్యం దుకాణాలతో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకం

**- మద్యం దుకాణాల పెంపుతో గ్రామాల్లో పెరుగనున్న అరాచకాలు**
**- మద్యం దుకాణాల పెంపు ఆలోచన వెంటనే వెనక్కి తీసుకోవాలి**
**- ఏ ఐ ఎఫ్ డి బ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ డిమాండ్.**



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి జులై 30(నిజం న్యూస్)ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ప్రతి ఊరికో వైన్స్ ,పట్టణానికో పబ్ అనే నిర్ణయాలతో గ్రామాల్లో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుందని ,ఒకవైపు మద్యం , గంజాయి ఉచ్చులో పడి యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటుంటే , వారి భవిష్యత్తును మరింత అంధకారం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్నటువంటి మద్యం దుకాణాల పెంపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య %ళి%ఏఐ ఎఫ్ డీ డబ్ల్యూ%రి% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వంగాల రాగసుధ డిమాండ్ చేశారు . ఈ మేరకు 30 రోజున నర్సంపేట లో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ 'ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి కేసిఆర్ తీసుకొచ్చిన మద్యం దుకాణాలను మొత్తం ఎత్తివేస్తానని బూటకపు హామీలు ఇచ్చి నేడు వాటి విస్మరిస్తూ ,2 వేల మద్యం షాపులు , 500 బార్ లకు కొత్త అనుమతులు ఇవ్వడానికి సిద్ధపడటం సిగ్గుచేటన్నారు .గ్రామాల్లో మద్యం షాపులు పెట్టడం మూలంగా కుటుంబాల్లో కలహాలు మొదలై బంధాలు విచ్ఛిన్నమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు .ముఖ్యంగా మహిళల పైన దాడులు హింస పెరిగే అవకాశం ఉందన్నారు .విద్యార్థులు , యువత ఆరోగ్యం నాశనం అవుతుందని వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ,విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సింది పోయి ,తాగుబోతులుగా తయారు చేయాలనుకోవడం విడ్డూరంగా ఉ ందన్నారు . మద్యం దుకాణాలు వద్దు – ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలి . యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేయాలి . మహిళలకు భద్రత కల్పించాలి . మా ఊరిని మద్యం అనే మాయా లోకంలోకి లాగొద్దని ,విజ్ఞప్తి చేశారు .రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మద్యం పాలసీ విధానాన్ని వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున మహిళను సమీకరించి ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు .

# ఫామ్ ఆయిల్ పంటసాగు పై అవగాహన కల్పించాలి

**- కె.ఎన్.బయో సైన్స్ ఆయిల్ ఫామ్ నర్సరీ సందర్శన చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్.**



టూరునాగారం(ములుగు) జులై30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఫామాయిల్ పంట సాగుతో రైతు పెట్టుబడి తక్కువ పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు బుదవారం వెంకటాపూర్ మండలంజవహర్ నగర్ దగ్గరలోని కె.ఎన్. బయోసైన్స్ హెఆయిల్ ఫామ్ నర్సరీని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నర్సరీ విస్తీర్ణం ఎన్ని ఎకరాలు? నర్సరీలో ఎన్ని మొక్కలు పెంచారుఎన్నినాటుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి? ఈ సంవత్సరం రైతులకు నాణ్యమైన మొక్కలు ఉన్నాయా ? తదితర విషయాలపై జిల్లా ఉద్యాన అధికారిని అడిగి తెలుసుకున్నారు.ఈ సంవత్సరం రైతులకు నర్సరీలో ఒక సంవత్సరం వయస్సు మొక్కలను పెంచి ఇవ్వగా, ఇంకా 1,17,000 మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఒక మొక్క 1.2 మీటర్ ఎత్తులో, 12 ఆకులు కలిగి నాణ్యమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ఉద్యాన అధికారి దండు సంజీవరావు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అవగహన కల్పించి ఎక్కువ ఎకరాల్లో నాటించాలని ఉద్యాన అధికారులకు ఆదేశించారు. నర్సరీ నిబంధనల మేరకు నాణ్యమైన మొక్కలను రైతులకు సకాలంలో అందించాలని, నర్సరీ నిర్వాహకులకు, నర్సరీ కంపెనీ వారికి కలెక్టర్ ఆదేశించారు. అన్ని రికార్డులు సిద్ధంగా ఉంచాలని నర్సరీ ఇంచార్జికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నర్సరీ ఇంచార్జ్ ఉద్యాన అధికారి జే. శ్రీకాంత్, నర్సరీ నిర్వాహకుడు కర్ణాకర్,ములుగు,వెంకటాపూర్ ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ నవీన్ నాయక్, జైన్ డ్రిప్ కంపెనీ ప్రతినిధి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా వాహనాలు తనిఖీలు



గోవిందరావుపేట ప్రతినిధి జులై 30( నిజంచెబుతాం)బుధవారం వాహనాల తనిఖీలను పస్రా ఎస్సై కమలాకర్ ముమ్మరంగా నిర్వహించారు. మావోయిస్టు పార్టీ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు మొదలుకావడంతో పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే మార్గాల్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మావోయిస్టులు తమ ఉనికి కోసం ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడకుండా కట్టడి చేయాలనే లక్ష్యంతో తనిఖీలు ముమ్మరం చేశారు. ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే అనుమానితులపైనా పోలీసులు నిఘా పెట్టారు. వారోత్సవాల నేపథ్యంలో మావోయిస్టులు ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడకుండా సరిహద్దుల్లోని పోలీస్‌స్టేషన్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నామని పస్రా ఎస్సై కమలాకర్ అన్నారు అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్దని ప్రజలకు సూచించారు.

# నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో..100 రోజుల ప్రణాళికలో భాగంగా..వివిధ కార్యక్రమాలు





రామగుండం జూలై 30, (నిజం న్యూస్) పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత ధ్యేయంగా..నిర్వహిస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతానికి తమ పూర్తి సహకారం అందిస్తామని,ప్రతిజ్ఞ చేయడంతో పాటు,100 ఆకారంలో నిలిచి,ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచారు.సప్తగిరి కాలనీలోని జ్యోతిభా పూలే బి సి బాలుర పాటశాల విద్యార్థులు బుధవారం వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా.. నగర పాలక సంస్థ అధికారులు,సిబ్బంది ఈ పాటశాల ను సందర్శించి వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సంధర్భంగా విద్యార్థులు వరుసలో నిలిచి వినూత్నంగా 100 ఆకారాన్ని ప్రదర్శించారు.కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అశోక్ నగర్,గాంధీ నగర్ లలో మురుగు నీటి కాలువల్లో పూడిక తొలగించారు.సెవెన్ ఎల్ ఇ పి కాలనీ రైల్వే లైన్,ఇందిరా నగర్ రోడ్డులో పిచ్చి చెట్లు తొలగించారు. మాతంగి కాలనీలో మొక్కలు నాటారు.వివిధ చోట్ల మంచి నీటి స్వచ్ఛత పరీక్షలు నిర్వహించారు.శిధిల భవనాలు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారు.ఆస్తి పన్ను సరి చేయడానికి క్షేత్ర స్థాయిలో తిరుగుతూ..భవనాల ప్రస్తుత కొలతలు నమోదు చేశారు.ఈ కార్యక్రమాలను నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షించగా,ఆర్ ఐ శంకర్ రావు,సానిటరీ ఇన్స్పెక్టర్లు కిరణ్,నాగ భూషణం,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,మెప్మా సి ఓ శ్వేత,వార్డు అధికారులు,సానిటరీ జవాన్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు .

# నూతన వ్యాపార సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాతృమూర్తి



జడ్చర్ల జులై 30, (నిజం చెపుతాం) మున్సిపాలిటీలో 23వ వార్డు గౌడ్ ఫంక్షనల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన "చాయిస్పాట్ " ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే మాతృమూర్తి జనంపల్లి శశికళ రెడ్డి , మున్సిపల్ చైర్పర్సన కోనేటి పుష్పలత . ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉ మాశంకర్,జ్యోతి, కుమ్మరి రాజు,ప్రశాంత్, శశికిరణ్,ఉమాదేవి మరియుకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు)జులై30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు.

బుధవారం ఎస్ఎస్ తాడ్వాయి మండలంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం లో జరుగుతున్న షేడ్ నిర్మాణ పనులను, క్యూలైన్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026 మహా మేడారం జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు వెడల్పు, గద్దెల ప్రాంగణంలో క్యూలైన్లు మార్పులు చేర్పుల ఏర్పాట్లు, మాస్టర్ ప్లాన్ పై ఎండోమెంట్, పోలీస్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, పూజారుల తో కలెక్టర్ చర్చించారుఅనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాడువాయి పరిధిలోని మేడారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తతతో ఉండి, మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించాలని, ఫీవర్ సర్వే చేయాలని, ఇంటింటి సందర్శనలో దోమల లార్వాను కలిగిన నీటిని తొలగించాలని, ప్రతి జరపీడుతులకు మలేరియా డెంగ్యూ ఆర్డిటి రక్త పరీక్షలు చేయాలని ఆరోగ్య సిబ్బందినీ ఆదేశించారు. ఉచిత వైద్య శిబిరానికి వచ్చి వైద్య సేవలు తీసుకున్న వారి వివరాలను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలను అందించి ప్రజల మన్ననలను పొందాలని సిబ్బందికి తెలిపారుఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, ఎండోమెంట్ ఈవో వీరస్వామి, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, సమ్మక్క సారలమ్మ గోవిందరాజు పగిడిద్దరాజు పూజారులు, ఎం సి హెచ్ టీం డాక్టర్ కీర్తి, స్టాఫ్ నర్స్ మమత, సూపర్వైజర్ సరస్వతి ఆరోగ్య కార్యకర్తరాజ్యలక్ష్మితిరుపతయ్య, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంపై గురి పెడితే ఉన్నత స్థాయికి ఎదుగుతారు

**- జీనియస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్,ప్రముఖ ఇంద్రజాలికుడు గద్దపాటి రామకృష్ణ**




చౌటుప్పల్,జులై30 (నిజం చెపుతాం):విద్యార్థులు లక్ష్యంపై గురి పెడితే ఉన్నత స్థాయిని సాధించగలరని జీనియస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్,ప్రముఖ ఇంద్రజాలికుడు గద్దపాటి రామకృష్ణ తెలిపారు.లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ సౌజన్యంతో చౌటుప్పల్ పురపాలిక తంగడపల్లి,మండల పరిధిలోని దేవలమ్మ నాగారం లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బుధవారం ఇంద్రజాల ప్రదర్శనను వ్యక్తిత్వ వికాస శిక్షణ మిలితం చేసి, నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు.కులము,మతం,పేదరికం ప్రతిభకు అడ్డు కాదని,ఎంతోమంది క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసంతో ఉన్నత స్థాయికి చేరుకున్నారని వివరించారు.మనిషి మెదడు కోటి కంప్యూటర్లతో సమానమని,ఎంతో శక్తివంతమైన మెదడును సరైన విధంగా ఉపయోగించుకుంటే అద్భుతాలు సాధించవచ్చునని తెలిపారు.ఎవరికైనా రోజుకు 24 గంటల సమయమే ఉ ంటుందని,దాన్ని సక్రమంగా ప్రణాళిక ప్రకారం వినియోగించుకోవాలని సూచించారు.సెల్ ఫోను వినియోగం సమయాన్ని తినేస్తుందని,దానికి బానిసైతే జీవితం నరకంగా మారుతుందని హెచ్చరించారు. సిగరెట్టు,గుట్కా,మద్యం అలవాటు ఎన్నో జీవితాలను నాశనం చేస్తుందని ఉదాహరించారు.విద్యార్థి జీవితం ఎంతో విలువైందనీ చెప్పారు.భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేదరికం నుంచి ప్రపంచం గౌరవించే స్థాయికి ఎదిగారని,ఆయన చెప్పినట్టుగా విద్యార్థులు పెద్ద లక్ష్యాలు పెట్టుకోవాలని వాటిని సాధించేవరకు విశ్రమించకూడదని తెలిపారు ప్రపంచంలో ఒక మనిషిని పోలిన మనిషి మరొకరు ఉ ండరని నీకు నువ్వే ప్రత్యేకమని,ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు జన్మభూమికి తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు, ప్రధానోపాధ్యాయురాలు ధీరావత్ భార్గవి,లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ చైర్మన్ తీరందాసు జగన్నాథ్, కార్యదర్శి ఎండి అతహర్ పాష, కోశాధికారి చిలువేరు మంగయ్య,లయన్స్ క్లబ్ సభ్యులు కటకం ప్రశాంత్,సంపూర్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

# సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**




ఏటూరునాగారం(ములుగు) జులై30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లా లోని వివిధ కూడలిలో జరుగుతున్న సుందరీకరణ పనులనుత్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లాలోని బండారుపల్లి కూడలి, గట్టమ్మ, జంగాలపల్లి కూడలీలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పరిశీలించి సంబంధిత అధికారులకు వివిధ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బండారుపల్లి కూడలిలో "ఐ లవ్ యు ములుగు. అనే సుందరీకరణ ను , గట్టమ్మ వద్ద సమ్మక్క సారక్క జాతర మరియు రామప్ప ల ప్రాశస్త్యం తెలియజేయు సుందరీకరణ పనులను, నార్లపూర్ బయ్యక్కపేట కూడలినందు కుంకుమ భరణి అంశాన్ని అలాగే తాడ్వాయి కూడలినందు ఆదివాసీలు బాణం సంధిస్తున్నట్టు ఉండాలని అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. అన్ని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంటఈ ఈ పి ఆర్ అజయ్ కుమార్, డి ఈ ధర్మేందర్, తదితరులు ఉన్నారు.ం

# తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి



రాజపేట,జూలై 30(నిజంచెపుతాం)ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన రాజపేట మండలం దూది వెంకటాపురంలో గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గోడిసెల శ్రీరాములు (48) రోజు మాదిరిగానే కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కేందుకు ఉదయం 6 గంటలకు వెళ్లాడు. చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు మోకు జారడంతో కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీరాములకు భార్య భాగ్య, కుమారుడు,కుమార్తె ఉ న్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ ఐ అనిల్ కుమార్ తెలిపారు.

# అక్రమంగా పశువుల రవాణా చేస్తున్న వాహనం పట్టివేత

**- డ్రైవర్ పై కేసు నమోదు**

చౌటుప్పల్,జులై 30 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో బుధవారం ఉదయం 7:30 గంటల సమయంలో వలిగొండ ఎక్స్ రోడ్ దగ్గర చౌటుప్పల్ పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా టీజీ 29 టి 3993 నెంబర్ గల బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో మొత్తం 09 ఆవులు ఉన్నాయి.ఈ పశువులను కోదాడ సంత నుండి కొనుగోలు చేసి హైదరాబాదులోని బహదూర్ పుర తబేళాకు తరలిస్తుండగా చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు. పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న వాహన డ్రైవర్ సత్తు సందీప్ (29) పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపారు.అనంతరం ఈ పశువులను చల్లూరు లోని గోశాలకు తరలించారు.




# చౌటుప్పల్ పట్టణంలో మంచినీటి సరఫరాకై పైప్ లైన్ల ఏర్పాటుకు పునాదులు వేస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి

చౌటుప్పల్,జులై30 నిజం చెపుతాం):అమృత్ 2.0 స్కీం కింద చౌటుప్పల్ పురపాలక పరిధి నందు నిర్మిస్తున్న నాలుగు ట్యాంకులకు నుంచి రాబోవు 50 సంవత్సరాలకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది కలగకుండా మంచినీటి సరఫరా పైప్ లైన్ ల ఏర్పాటుకై మున్సిపల్ కార్యాలయంలో ఏఈఈ నితీష్ రెడ్డి మరియు కేఎన్ఆర్సి కన్సల్టెన్సీ వారితో,టిడబ్ల్యూఐ వారితో కూలంకుశంగా చర్చించి,సూచనలను సలహాలను తీసుకుంటూ దిశా నిర్దేశం చేశారు.ం



# ఆహార భద్రత కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 30(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆహార భద్రత కార్డులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ...ప్రజా పాలనలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు 6 కిలోల చొప్పున తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యంతో పేద వారు అన్నం తినకుండా బియ్యం దళారులకు అమ్ముకునేవారు,ప్రజా ప్రభుత్వం వచ్చాక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన మేరకు పేదవారు కడుపునిండా అన్నం తినాలనే సంకల్పనతో సీఎం రేవంత్ రెడ్డి ఏ బియ్యం తింటున్నారో అదే బియ్యం ప్రతి పేదవారు సన్న బియ్యంతో కడుపునిండా తినాలని గొప్ప కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. పేదవారి సొంతింటికల నెరవేర్చేందుకు అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు.గత ప్రభుత్వంలో కొత్తగా పెళ్లి అయిన వారికి,పిల్లలు పుట్టిన వారిని రేషన్ కార్డులు చేర్చాలంటే అనుమతించలేదని ఈ ప్రభుత్వం వచ్చినాక రేషన్ కార్డులో లబ్ధిదారులు నమోదుకు నిరంతర ప్రక్రియగా చేపట్టామన్నారు. ప్రజా పాలన ద్వారా ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండం సంజీవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూర్ ఎం మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ లింగయ్య

ఆత్మకూర్(ఎం) జులై 30(నిజం చెపుతాం)ఆత్మకూరు ఎం పోలీస్ స్టేషన్ కి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ లింగయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతి భద్రతలు బలోపేతం కోసం కృషి చేస్తానని ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజలతో కలిసి ముందడుగు వేస్తానని పోలీసులు మరియు ప్రజల మధ్య సవ్యమైన సంబంధాలు ఏర్పడే విధంగా కృషి చేస్తానని అన్నారు2



# సీఎం. రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది.

నేరేడుచర్ల, జులై 30(నిజం చెపుతాం న్యూస్): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు. బుధవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని ఒకటో వార్డులోని గుంజ అనూష భర్త అంజి 60,000/-రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఆసుపత్రుల్లో పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు వారికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఉందన్నారు.ఇరిగేషన్ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్కుమార్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించినట్లు తెలిపారు. వారి సహకారంతో నేరేడుచర్ల మున్సిపాలిటీ అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నాగేష్ మాజీ కౌన్సిలర్ ఎస్కే భాష కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొణతం రాంరెడ్డి బాదే నాగరాజు మక్కల నాగయ్య, అలివేలు తదితరులు పాల్గొన్నారు.



# శివాలయంలో ధర్మ జాగరణ సమితి సమావేశం

నేరేడుచర్ల, జులై 30(నిజం చెపుతాం న్యూస్) ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ధర్మజాగరణ కార్యకర్తల సమావేశం రెండు రోజుల పాటు బుధవారం స్థానికశివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో వివిధ మండలాల నుండి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు. సనాతన హిందూ ధర్మ ప్రచారం చేస్తూ మత మార్పిడులు ఆపడం, మారిన వారిని తిరిగి స్వధర్మంలోకి తీసుకొని రావడం ముఖ్య పనిగా సంస్థ పనిచేస్తుందని సంస్థ బాధ్యులు మామిడి చంద్రశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 40 మండలాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నందుల లక్ష్మీనరసింహశాస్త్రి, పూర్తి సమయ కార్యకర్తలు బంటు శ్రీనివాస్, నరియ నాయక్ స్థానిక ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మోహన్, సతీష్ మహిళలు తదితరులు



# పలు కుటుంబాలను పరామర్శించిన కౌంగ్రెస్ పార్టీ నాయకులు

నాగారం జులై 30.నిజం చెపుతాం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో బొంకూరు ముత్తమ్మ, ఆలకుంట్ల సోమ నరసయ్య ఇటీవల మృతి చెందగా ఇరు కుటుంబాల సభ్యులను బుధవారం పరమార్శించి, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు. బాధిత కుటుంబ సభ్యులకు 3000 రూపాయల ఆర్థిక సాయం మరియు 50 కేజీల బియ్యం అందించిన జంగిలి ఉపేందర్ రావ్, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాగు సరస్వతి వెంకన్న, భాస్కర్ల మురళి, జాన్ వెస్లీ, జంపాల జనార్దన్, యాదగిరి, గట్టు రవి, కల్లేట్లపల్లిరాములు, వెంకన్న, సోమయ్య, బాలు, కడారి సోమ నరసయ్య, తిగుళ్ల వెంకన్న, ఎస్కే కాశిం, రఫీ, బత్తుల మల్లేష్, నాతి మధు, చీకటి పవన్, ఆలకుంట్ల శ్రీను, ఎర్ర లతీఫ్, తదితరులు పాల్గొన్నారుం



# గరుడ ఆళ్లవార్ కి నవ కలశ పంచామృత అభిషేకాలు

**- శోభాయమానంగా స్వర్ణగిరీశున్నీ నిత్య కళ్యాణోత్సవం.**

**-స్వర్ణగిరి పద్మావతి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవ.**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 30(నిజం చెపుతాం)తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం రోజు గరుడ పంచమిని పురస్కరించుకొని గరుడ ఆళ్లవార్ కి నవ కలశ పంచామృత అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామికి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి రవణాచార్యుల దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6:30 లకు స్వామి వారికి మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరు వీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. సాయంత్రం 7:30 లకు శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవ ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురలీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.



# మూడో వార్డులో కుక్కల గుంపు కాలనీ వాసులకు ముప్పు

జడ్చర్ల జులై 30, (నిజం చెపుతాం) జడ్చర్ల మండలంలో మూడో వార్డులో ప్రజలను వీధి కుక్కలు భయపెడుతున్నాయి. ఒంటరిగా నడుచుకుంటూ వెళ్లినా, బైకులపై వెళ్లినా వీధి కుక్కల గుంపు భౌ భౌ అని బిగ్గరగా భయపడేలా అరుస్తూ వెంటాడుతున్నాయి. దీంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు జంకుతున్న పరిస్థితి. పలువురు మహిళలు మార్నింగ్ వాక్ మానివేశారు. పలువురు వీధి కుక్కల దాడిలో గాయపడుతూ రేబిస్ ఇంజక్షన్ల కోసం ఆస్పత్రుల బాటపడుతున్నారు.. దీంతో తాము ఎదుర్కొంటున్న ప్రధాన ఇబ్బందుల్లో వీధి కుక్కల సమస్య మొదటిదిగా పలువురు పేర్కొంటుండటం కుక్కల సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. . దీంతో వీధి కుక్కల నియంత్రణపై అధికారులు ప్రేక్షక పాత్రకే పరిమితమైన పరిస్థితి. వీధి కుక్కల విజృంభన ఇలాగే కొనసాగితే సమీప కాలంలో మరింత భయంకరమైన పరిస్థితులు నెలకొంటాయని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు, అధికారులు వెంటనే వీధి కుక్కల నియంత్రణకు చిత్తశుద్ధి చూపాలని కోరుతున్నారు,



# పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలి...

రామగుండం జులై 30, (నిజం న్యూస్)ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడి కేంద్రాలలో నమోదు అయ్యేలా చూడాలి.ప్రతి గర్భిణి, బాలింతలకు పౌష్టిక ఆహారం అందేలా చర్యలు.పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలు చేయాలి. సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్.జిల్లాలో 5 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని 5 సంవత్సరాల లోపు పిల్లలందరి ఎత్తు, బరువు రెగ్యులర్ గా చెక్ చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పిల్లలను కూడా తప్పనిసరిగా చెక్ చేసి సామ్ (బరువు తక్కువ),మామ్(ఎత్తు తక్కువ)పిల్లలను గుర్తించాలని అన్నారు. ప్రతి నెలా ప్రైవేట్ పాఠశాలలో చదివే పిల్లల ఎదుగుదల మానిటరింగ్ కోసం షెడ్యూల్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పోషక లోపం ఉన్న పిల్లలకు తప్పనిసరిగా బాలామృతం ప్లస్ సరఫరా చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీల నమోదు 100% ఉండాలని, మంథని సెక్టార్ లో 66 గర్భిణుల రిజిస్ట్రేషన్ జరిగితే,సుల్తానాబాద్, గర్రెపల్లి వంటి సెక్టార్ లలో 170 పైగా జరుగుతున్నాయని, లోపాలను గుర్తించి పూర్తి స్థాయిలో ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడీ కేంద్రంలో నమోదయ్యేలా చూడాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో పని చేయాలని,ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ జరిగిన ప్రతి గర్భిణీ మహిళ తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో రిజిస్టర్ కావాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణిగా ఉన్నప్పుడు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తీసుకుంటే పిల్లల ఎదుగుదల బాగుంటుందని ప్రచారం చేయాలని అన్నారు. గర్భిణీ మహిళల రిజిస్ట్రేషన్ తో పాటు, ప్రతి నెలా 21 రోజులు అంగన్వాడీ కేంద్రానికి తప్పనిసరిగా వచ్చేలా ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రానికి తక్కువగా వచ్చే గర్భిణులను ట్రాక్ చేయాలని,ప్రతి గర్భిణీ మహిళకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల అటెండెన్స్ తక్కువగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.గర్భిణీ మహిళలు, బాలింతలు,5 సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించడం కోసమే అంగన్వాడీ వ్యవస్థ ఏర్పాటు చేశామని, పిల్లలు అంగన్వాడీ కేంద్రానికి రాకపోతే వారి పోషణ సరిగ్గా ఎలా ఉంటుందని కలెక్టర్ ప్రశ్నించారు. అంగన్వాడీ కేంద్రంలో నమోదైన పిల్లల హాజరు వివరాలను రెగ్యులర్ గా సిడిపిఓ, సూపర్ వైజర్లు రివ్యూ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అంగన్వాడి సెంటర్ లో అవసరమైన పౌష్టికాహారం నిల్వలు, త్రాగు నీటి సరఫరా చెక్ చేసుకోవాలని అన్నారు.సూపర్ వైజర్లు ప్రతి రోజూ రెండు అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటించడం యొక్క ప్రాముఖ్యత గురించి సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కొత్త రేషన్ కార్డ్ పంపిణి బోథ్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్

ఇచ్చోడ జులై 30,(నిజం చెపుతం న్యూస్) ఇచ్చోడ మండల కేంద్రంలోని రైతు వేదికలో భవనంలో నిర్వహించిన రేషన్ కార్డును ప్రజా పాలనలో కార్యక్రమంలో మీసేవ ద్వారా కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 655 రేషన్ కార్డులను బుధవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేతుల మీదుగా పంపించడం జరిగింది. అలాగే రేషన్ కార్డులను స్థానిక ఇచ్చోడ మండల తహసిల్దార్ సత్యనారాయణ రావు మాట్లాడుతూ రేషన్ కార్డ్ లబ్ధిదారులకు సంతోషకరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మహిళలు,బిఆర్ఎస్ మండల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రేషన్ కార్డ్ లబ్ధిదారు లు తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చోడ పీహేచ్ సిలో డిఎంహెచ్ఓ తనకి

ఇచ్చోడ జులై 30,(నిజం చెపుతాంన్యూస్) ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి రాథోడ్ నరేందర్ బుధవారం రోజు సందర్శించారు. ఆసుపత్రిలోని ఫార్మాసిస్ట్ గది, రికార్డులను పరిశీలించారు, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సుభాష్, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆలయా నిర్మాణానికి సహకారం అందిస్తా

**- దేవాలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి..**

**మాడ్గుల జులై 30 (నిజం చెపుతాం): మండల పరిధిలోని అవురుపల్లి,** నల్లవారి పల్లి గ్రామాల సరిహద్దులో వెలసిన శ్రీ స్వయంభు కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణ స్థలాన్ని, కమిటీ చైర్మన్ బాలమోని రవికుమార్ గౌడ్ ఆహ్వానం మేరకు కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం సందర్శించారు. ఆలయానికి సంబంధించిన ప్రహరీ గోడ,సిసి రోడ్డు,బోరు మోటర్ మంజూరు చేయాలని ఆలయ చైర్మన్ రవి కుమార్ గౌడ్ ఎమ్మెల్యేను కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్టు ఆలయ చైర్మన్ చెప్పారు. నిర్మాణానికి అవసరమయ్యే నిధులను మంజూరు చేయడానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అంతకుముందు ఎమ్మెల్యే కసిరెడ్డిని శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ చైర్మన్ బాలమోని రవి కుమార్ గౌడ్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గౌని నరసింహ గౌడ్, కేశమౌని శ్రీనివాస్ గౌడ్,జీవి గౌడ్,గౌని నిరంజన్ గౌడ్ అలవాల వెంకటయ్య గౌడ్, బాలమోని కృష్ణయ్య గౌడ్, గౌని శ్రీనివాస్ గౌడ్, బాలమోని వెంకటయ్య గౌడ్ ( నల్ల వారి పల్లి ),గౌని చిన్న నరసింహ గౌడ్, బాలమోని శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం గౌడ్ తదితరులు ఉన్నారు.



# సెయింట్ మార్టిన్ స్కూల్ లో విద్యార్థుల మరణాలు

**-యాజమాన్యంను ప్రశ్నిస్తే అక్రమఅరెస్టులు..**

శేరిలింగంపల్లి, జులై 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మియాపూర్ సెయింట్ మార్టిన్ స్కూల్లో వారం రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవటం జరిగింది. ఈది ముమ్మాటికి పాఠశాల నిర్వహణ తప్పు. ధీని గురించి ప్రశ్నించడానికి వెళ్ళిన బి ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగం నాయకులైన వై రాజు, మల్లికార్జున్ , రాజు వడ్డే రాజ్, కోటేశ .వై, జస్వంత్ తదితరుల ను అక్ర మంగా అరెస్టు చేశారు. వారిని మానసికంగా వేది%శీ%చి అక్రమ కేసులు పెట్టడం జరిగింది.విద్యార్థుల కోసం ఎన్ని కేసులు అయినా భరించడానికి విధార్ధి నాయకులు రెడీ ఉన్నారు అని తెలిపారు. ఈ సందర్భంగా అండగా నిలిచిన బి ఆర్ ఎస్ లీగల్ సెల్ కళ్యాణ్ , జాహింగీర్ ,లక్ష్మణ్ , బిఆర్ఎస్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు బిఎస్ఎన్ కిరణ్ యాదవ్ , యశ్వంత్ ,రోజా , మల్లేష్ తదితరులకి ఈ సందర్భంగా వారు ధన్యవాదములు తెలిపారు.




# సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం.

శేరిలింగంపల్లి, జులై 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లోని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మరబోయిన అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ అములుకు ఆర్డినెన్స్ తెచ్చిన ఘనత కాంగ్రెస్దే. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో బీసీలపై మౌనంగా ఉన్న కవిత, ఇప్పుడు ఎంత ప్రేమ ఒలుకబోసినా ఎవరు నమ్మరు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తే.. అప్పుడు మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్ ఎందుకు మాట్లాడలేదు అ



# సుందరీకరణతో చెరువులకు పూర్వ వైభవం..

**-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, జులై 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – చెరువుల సుందరీకరణ మరియు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు తెలియచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న చెరువుల సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులపై మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి మరియు ఇరిగేషన్ అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి లోగల చెరువులలో జరుగుతున్న సుందరీకరణ మరియు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, పనులలో అలసత్వం లేకుండా నిర్ణిత సమయంలో చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, మిగతా చెరువుల అభివృద్ధి పనులకు త్వరలోనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించేల చర్యలు తీసుకోవాలని అధికారులకు పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు గోపిచెరువు, చాకలిచెరువులోకి చేరుతుండటంతో కలుషితం అవుతున్నందున యుద్ధప్రాతిపదికన పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. ప్రత్యేక డైవర్షన్ ఏర్పాటుచేసి మురుగునీరు చేరకుండా చూడాలని అందుకు అధికారులు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. చెరువులను సుందరీకరించి అహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఎస్ ఈ శ్రీనివాస్, ఈ ఈ నారాయణ, డి ఈ నళిని, ఏ ఈ లక్ష్మీ నారాయణ, ఏ ఈ శ్రీనివాస్, ఏ ఈ శశాంక్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# సబ్ సెంటర్ ను తనిఖీ చేసిన సెంట్రల్ టీం

గరిడేపల్లి జులై 30(నిజం చెపుతాం) బుధవారం రోజు గరిడేపల్లి సబ్ సెంటర్ ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అధికారిని డాక్టర్ పర్వీన్ తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా అన్ని జాతీయ కార్యక్రమాల రికార్డులను, రిపోర్టులను పరిశీలించారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్య క్రమాన్ని పరిశీలించారు. మాతా శిశు సంరక్షణ కార్యక్రమాల రికార్డులను పరిశీలించారు. మరియు ఫీల్డ్ లో గృహ సందర్శనాలు చేసి ఎన్ సి డి కార్యక్రమంలో భాగంగా అసంక్రమిత వ్యాధులైన బిపి, షుగర్ మందులు వాడుతున్న వారిని కలిసి వారికి అందుతున్న సేవలను గురించి అడిగారు. టీ.బి మందులు వాడుతున్న వారిని కూడా కలిసి వారికి మందులు అందే విధానాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల గురించి తెలుసుకున్నారు. ప్రజలు ప్రస్తుత సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. నరేష్ , డి.పి.ఓ ఉమా, ఎన్సీడీ కోఆర్డినేటర్ సాంబశివరావు హెల్త్ సూపర్వైజర్ అంజయ్య గౌడ్, ఏఎన్ఎం కవిత, బాలకృష్ణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆ అసైన్డ్ భూమి ఎవరికి దక్కేను?

మాడ్గుల జులై 30 (నిజం చెపు తాం): మండల పరిధిలోని ఆర్కపల్లి రెవిన్యూ శివారులో సర్వే నెంబర్ 278 అసైన్డ్ భూమిపై ఇరు వర్గాలు ఎవరి పైరవీలు వారు జోరుగా సాగిస్తున్నట్లు మండలంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అసైన్డ్ భూమిని నిరుపేదలను గుర్తించి పట్టాలు మంజూరు చేస్తారు.కానీ గతంలో ఆ నిబంధనలు ఏమి పట్టించుకోకుండా రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగి అధికారుల ఇష్టానుసారంగా అసైన్డ్ కమిటీల తీర్మానం లేకుండానే మండలంలో పలుకబడి ఉన్న నాయకులకు అసైన్డ్ పట్టాలు ఇచ్చిన విషయం మండల ప్రజలందరికీ తెలిసినదే.అది ఆసరాగా చేసుకొని మండలంలో కొంతమంది పలుకుబడి ఉన్న వ్యక్తులు అసైన్డ్ భూములను అమ్మకానికి పెట్టి కోట్ల రూపాయలు దండుకున్నట్టు తెలుస్తుంది.అసైన్డ్ భూములను ప్రభుత్వ నిబంధనల మేరకు సాగు చేసుకుని జీవనోపాధి పొందాల్సి ఉంటుంది.ఆ నిబంధనలు ఏమి పాటించకుండా మండల తాహాసిల్దార్ కార్యాలయ అధికారులు కిమ్మనకుండా ఆ భూములపై లావాదేవీలు జరపడానికి సంసిద్ధమవుతుండడంతో సంబంధిత అధికారులపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. అయినాప్పటికీ సంబంధిత అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఇరు వర్గాలను గుప్పిట్లో పెట్టుకొని మండలంలోని ఓ గ్రామంలో ఇరు వర్గాలకు నోటీసులు అందజేయడం శోచనీయం.ఈ విషయంపై జిల్లా రెవిన్యూ అధికారులు చొరవ చూపి తగాదాలో ఉన్న అసైన్డ్ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా రెవెన్యూ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో మండల ప్రజలు వేచి చూడాల్సిందే.



# కేశంపేట మండలంలో ప్రారంభోత్సవాల జాతర ప్రజల ఆనందానికి అంతులేదు



కేశంపేట జూలై 30(నిజం చెపుతాం)కేశంపేట మండలంలో వేముల నర్వ గ్రామంలో 2వ అంగన్వాడీ బిల్డింగ్ కు భూమి పూజ చేయడం జరిగింది,గత కొన్ని సంవత్సరాల నుండి ఇబ్బందుల పడుతూ ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ఉండడం గమనించి పడుతున్న ఇబ్బందులను చూడలేక అంగన్వాడి బిల్డింగు ఇచ్చినందుకు ఎమ్మెల్యే శంకర్ కు ఐ సి డి ఎస్ సిబ్బంది టీచర్ కృతజ్ఞతలు తెలిపారు, గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తో ముచ్చటించడం జరిగింది, పూటోని గూడ గ్రామంలో గ్రామ పంచాయతీ భావనమున కు భూమి పూజ చేయడం జరిగింది, అల్వల గ్రామంలో మహిళా సంఘము భవనం మంచి నీటి పైపులైను 24 గంటల కరంట్ ట్రాన్స్ఫర్మారు ఈజీఎస్ వారి ఆధ్వర్యంలో వొనా మహోత్సవకార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో జరిగింది,కొత్తపేట్ గ్రామములో ముదిరాజ్ బిల్డింగ్ ప్రారంభోత్సవం చేశారు ,సుందరపురం గ్రామములో నూతన గ్రామపంచాయతీ బిల్డింగ్ ప్రారంభోత్సవం, కేశంపేట్ గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీధరరెడ్డి గారి తల్లీ తండ్రి జ్ఞాపకర్థం ఎస్సీ కాలనిలో నూతన వాటర్ ఫిల్టర్ ఎస్సీ కమ్యూనిటీ హాలకు భూమి పూజ , నూతన అంగన్వాడీ భవనంకు భూమిపూజ మనషిక వికలాంగుల భావనమునకు భూమి పూజ తదుపరి కార్యక్రమంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో రేషన్ కార్డుల పంపిణి చేశారు, కేశంపేట మండలం ఇతర గ్రామాలలో ఎన్నడు లేని విధంగా ప్రారంభోత్సవ వేడుకలు జరిగాయి ప్రతి ఊరిలో ప్రజలు ప్రారంభోత్సవంలో పాల్గొని ఆహ్లాదకరమైన ఆనంద ఉత్సవాలతో పాల్గొన్నారు, కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేశంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామ ల మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు,గ్రామ కమిటీ అధ్యక్షులు,మహిళా నాయకురాలు,యువజన నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయా

# స్వర్ణకార కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

సోమాజిగూడ, జూలై 30(నిజం చెప్తాం): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో చేతివృత్తులకు మళ్ళీ మంచి రోజులు వస్తాయని భావించి తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులకు రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా ఇంకా అన్యాయం జరుగుతూనే ఉంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా స్వర్ణకారులకు మనుగడను దెబ్బతీసే విధంగా కార్పోరేట్ తరహాలో నూతనంగా జ్యూవెలరీ షోరూంలు విరివిగా ఏర్పడుతున్నాయి. దీంతో మేము అనాదిగా వస్తున్న కులవృత్తులనే నమ్ముకొని, వృత్తిపైనే ఆధారపడిన స్వర్ణకార కుటుంబాలు పనులు కరువై రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది.షోరూములలో, రెడీమేడ్ ఆభరణాల అమ్మకాల వల్ల, స్వర్ణకారులకు చేతినిండా పని లేకుండా పోవడంతో. రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతున్న బంగారం ధరల వల్ల, స్వర్ణవృత్తి క్షీణించి, స్వర్ణకారుల జీవితాలు దుర్భరమగుచున్నవి. మరొక వైపు ప్రతి పట్టణములో కార్పోరేట్ జ్యూవెల్లరీ ఏర్పాటు వల్ల స్వర్ణకారులు తమ వృత్తి పరిరక్షణ కొరకు జీవన్మరణ పోరాటము చేయాల్సివస్తుంది. స్వర్ణకారులకు కార్పోరేటర్ జ్యూవెలరీ వల్ల స్వర్ణకారులు వృత్తిని కోల్పోయి, ఆర్థిక ఇబ్బందులతో దుర్భర పరిస్థితి ఏర్పడి ఆకలితో 200 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. స్వర్ణకార కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి. దొంగ బంగారం కొన్నారని నేపంతో పోలీసుల వేధింపులతో స్వర్ణకారులు ఇబ్బందికి గురవతున్నారు. 272 జి.ఓ. సవరణ చేసి అమలు చేయాలి. కార్పోరేటర్ జ్యూవెల్లరీలో పుస్తె మెట్టెలు అమ్మకుండ స్థానిక స్వర్ణకారులు చేసే విధంగా ప్రభుత్వం ఒక జి.ఓ. అమలు చేయాలి. 45 సంవత్సరాలకే వృత్తి పని చేస్తున్న స్వర్ణకారులు కంటి చూపు కోల్పోతున్నారు. కాబట్టి 50 సంవత్సరాలు నిండిన ప్రతి స్వర్ణకారుడికి గీత, నేత కార్మికులకు అందచేస్తున్న విధంగా పెన్షన్ అమలు చేయాలని 2008 సంవత్సరంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 5మెన్ కమిటి వేసి తమిళనాడు, రాజస్తాన్, కేరళ, గుజరాత్లలో కమిటి అధ్యయనం చేశారని, ఆ కమిటి రిపోర్ట్ 2009 సంవత్సరంలో ప్రభుత్వానికి నివేదక అందచేశారు. ఆ నివేదికను బట్టి నవంబర్ 2024లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్పోరేషన్ ఏర్పాటు చేసిందని, అదే విధంగా తెలంగాణ రాష్ట్రం కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి. ఆర్థిక సామాజిక రాజకీయ విద్యా రంగాలన్నింటిలోను స్వర్ణకారులు కనీస హక్కులను సైతం నోచుకోలేక పోతున్నారని స్వర్ణకారులకు మేలు చేకూర్చుటకు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించాలి. ఈ కార్యక్రమంలో రాఘవ చారి అధ్యక్షుడు, వెంకటస్వామి ప్రధాన కార్యదర్శి, చంద్ర శేఖర్ కోశాధికారి, నాగరాజ్ చారి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పెండింగ్ నోటరీలను వెంటనే బర్తీ చేయలి : ఐ.యల్.పి.ఏ.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జులై 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర ప్రభుత్వం 2021 లో ఇచ్చిన కేంద్ర ప్రభుత్వ నోటరీ నోటిఫికేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రం లో దరఖాస్తు చేసియున్న 1900 మంది న్యాయవాదులను వెంటనే నోటరీలు గా నియామకం చేయలని, గత నాలుగు సంవత్సరాలుగా ఈ సమస్య పరిష్కారం కావడం లేదు అని, కేంద్ర ప్రభుత్వ న్యాయ శాఖ భాధ్యులతో ఈ విషయం పై చర్చించి పెండింగ్ లో ఉన్న నోటరీలను వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, కొత్త నోటరీ నోటిఫికేషన్ విడుదల కు కృషి చేయాలని ఐ.యల్.పి.ఏ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు యన్. రాంచంద్రర్ రావు కు ఐ.యల్.పి.ఏ జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హల్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రామచంద్ర రావు కు ఐ.యల్. పి.ఏ జిల్లా కమిటీ కమిటీ కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ,




సుంకర భానుప్రియ, మహమ్మద్ సాదిక్ పాషా, యన్. ఉషారాణి, వడ్లకొండ హరి, దేవేంద్ర వర ప్రసాద్, అంకుష్ పాష, వి.రాజేశ్వరరావు, తదితరులు వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన రామచంద్రరావు సమస్య పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారని జనపరెడ్డి గోపి కృష్ణ తెలిపారు.

# మెజిస్ట్రేట్ మెండు రాజమల్లుకు ఘన సన్మానం







**- కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు రత్నకుమార్,**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జులై 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు ఘనంగా సన్మానించారు. మెండు రాజమల్లు ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి,శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు తో వారి అనుభవాలు పంచుకున్నారు. రాజమల్లు 1998 మార్చిలో న్యాయవాదిగా బార్ కౌన్సిల్లో నమోదయి న్యాయవాదిగా విశేష సేవలు అందించారని కొనియాడారు. న్యాయవాద వృత్తిని చేపట్టిన తర్వాత కొత్తగూడెంలో సీనియర్ న్యాయవాది దివంగత సానికొమ్ము కాశిరెడ్డి వద్ద జూనియర్ గా చేరి పలు కేసులలో తన ప్రతిభను చాటుకున్నారు. సానికొమ్ము కాశి రెడ్డి కేటీపీఎస్ స్టాండింగ్ కౌన్సిల్ లీగల్ అడ్వైజర్ గా ఉండగా కే టీ పీ ఎస్ కు సంబంధించిన పలు కీలక కేసులు వాదించారు. ప్రియాంక అలా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో ప్రియాంక అలా మరియు అప్పటి ఎస్. పి. డాక్టర్ వినీత్ మరియు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ల చేతుల మీదుగా ప్రభుత్వ అవార్డు అందుకున్నారు. ఇప్పుడున్న సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ బిరుదు రాజు మరియు అప్పటి కలెక్టర్ ప్రియాంక అల చేతులమీదుగా ప్రభుత్వ అవార్డు ను అందుకున్నారు.

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాజీ టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ విప్ రేగ కాంతారావు జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్ మరియు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి.రోహిత్ రాజు ల చేతుల మీదుగా ప్రభుత్వ అవార్డు అందుకున్నారు.

7. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరే పల్లి నందా నుండి న్యాయశ్రీ అవార్డును అందుకున్నారు.

8.ఇటీవల కొత్తగూడెంలో స్పెషల్ జుడీసీఎల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పదవిని అలంకరించారు. అంచలంచెలుగా ఎదిగిన మెండు రాజమల్లు న్యాయవాద వృత్తికే తలమానికం.ఆయనకు మనమంతా శుభాకాంక్షలు తెలియజేస అందించాలని, యువ న్యాయవాదులు మెండు రాజమల్లు ను ఆదర్శంగా తీసుకొని న్యాయవాద వృత్తికి వన్నె తేవాలనివారు అన్నారు ఈ కార్యక్రములో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ అధ్యక్షులు రత్నకుమార్, ముత్యాల రాజేష్ కత్తి బాలకృష్ణ జక్కుల ఫాల్గుణ సతీష్ వాసు శ్రీమన్నారాయణ, ప్రవీణ్, పోలయ్య, నవీన్, కనకారావు, శ్రీనివాస్, కౌశిక్, సందీప్, సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా రత్నకుమార్

**- జిల్లాలో స్టాప్ రిపోర్టర్ల సమావేశంలో ఎన్నిక**

**- జిల్లా నలుమూలల నుండి పాల్గొన్న జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు జిల్లా బ్యూరోలు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సత్యనారాయణ జూలై 30 ( నిజం చెపుతాం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా రత్న కుమార్ ఎన్నిక. చుంచుపల్లి మండలం సిపిఐ కార్యాలయంలో బుధవారం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశం అనంతరం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా అక్కారపు రత్న కుమార్ ను జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీగా ముత్యాల రాజేషను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతనంగా ఏర్పాటు చేయబడిన కొత్తగూడెం ప్రెస్ క్లబ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ జిల్లా స్టాపర్లు పాల్గొనడం జరిగింది. పత్రికేయ రంగం అనేది ఈ సమాజంలో నాలుగవ స్తంభంగా ఉందని సమాజంలో జరిగే అన్యాయాలు పై అనునిత్యం కలం గలమై తన గొంతు ఎత్తుతుందని ఎంతటి అన్యాయల పైన పోరాడే హక్కు నైతిక విలువలు గౌరవం ప్రాధాన్యత పాత్రికేయిాయులకే ఉందని ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన రత్నకుమార్ అన్నారు బుధవారం రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం సిపిఐ పార్టీ ఆఫీస్ లో జరిగిన జిల్లాస్థాయి స్టాప్ రిపోర్టుల సమావేశంలో పాత్రికేయ మిత్రులు పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిపారు ఈ సమావేశంలో నూతనంగా ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేయాలని పాత్రికేయులు ఎదురవుతున్న ఇబ్బందులపై ఎలా స్పందించాలో నైతిక విలువలు కూడిన ఈ సమాజంలో పాత్రికేయుల విలువలు ప్రాధాన్యతలపై చర్చించి పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా అక్కరపు రత్నకుమారుని జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీగా ముత్యాల రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ పత్రికలలో జిల్లా స్థాయి రిపోర్టర్లు కత్తి బాలకృష్ణ జక్కుల పాల్గొన సతీష్ వాసు శ్రీమన్నారాయణ ప్రవీణ్ పోలయ్య నవీన్ కనకరావు శ్రీనివాస్ కౌశిక్ సందీప్ నిజం న్యూస్ సత్యనారాయణ తదితర జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు పాల్గొన్నారు..

# విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి యుఎస్పిసి

భద్రాచలం జులై30(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సమస్యలతోసతమతమవుతున్న ఉపాధ్యాయులు తమ విధినిర్వహణలను సమర్ధవంతంగా నిర్వర్తించలేకపోతున్నారని, విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు సంపూర్ణంగా పరిష్కరించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 25% నిధులు కేటాయించాలని ఉ పాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి) రాష్ట్ర నాయకులు బి.రాజు, జిల్లా నాయకులు ఎస్.విజయకుమార్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) చేపట్టిన ఉద్యమ కార్యచరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 5న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు చేపట్టిన ధర్నాను విజయవంతం చేయడానికి సన్నాహక సమావేశాన్ని టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించబడిన సందర్భంగావారు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ప్రజాపాలన అందిస్తామని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని నినాదాలతో పాటుగా ఉద్యోగ, ఉ పాధ్యాయ, కార్మిక సమస్యలపై తమ ఎన్నికల మేనిఫెస్టోలో అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 19 నెలలు గడచినప్పటికి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ముఖ్యమైన అనేక సమస్యలను పరిష్కరించడంలో మాత్రం తీవ్ర జాప్యాన్ని ప్రదర్శిస్తూ మీనమేషాలు లెక్కిస్తున్నదని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి) రాష్ట్ర నాయకులు బి.రాజు, జిల్లా నాయకులు ఎస్.విజయ్ కుమార్ లు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివక్షకు గురైన విద్యా రంగం, ఉ పాధ్యాయుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశించడం జరిగిందని, అందుకు భిన్నంగా గత పాలకులు ప్రతి ఏటావిద్యారంగానికి నిధుల కేటాయింపులను కుదిస్తూ విద్యారంగాన్ని ఉద్దేశపూర్వకంగా పూర్తిగా విధ్వంసానికి గురిచేసిందని, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పిందని, కొన్ని సంఘాలను అనుయాయులుగా మార్చుకున్నదని, గత ప్రభుత్వం అనుసరించిన విధానాల రూపం మార్చి ప్రస్తుత పాలకులు అమలు చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలోని 206 సంఘాలతో ఏర్పడిన తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీ ఈజ్ ఏసి) ఉద్యమ కార్యాచరణ ప్రకటించగానే మంత్రుల, అధికారుల



కమిటీలను వేయడం, చర్చల పేరుతో కాలం గడపడం, ప్రతినెలా పెండింగ్ బిల్లుల చెల్లింపులకు 700 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పడం లాంటి ప్రభుత్వ విధానాల వలన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పోరాట కార్యాచరణను ప్రకటించిందని వారన్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, గిరిజన సంక్షేమ, మోడల్ స్కూల్స్ కేజీబీవీ, గురుకుల పాఠశాలల సమస్యలతో పాటుగా ఆయా విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సుమారు 30 సమస్యలతో మూడు దశల పోరాట కార్యక్రమాన్ని యుఎస్పిసి చేపట్టిందని, మొదటి దశ మండలంలోని తహసిల్దార్లకు మెమోరాండం సమర్పించడం జరిగిందని, రెండో దశ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో గల కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించి కలెక్టర్లకు వినతి పత్రాన్ని సమర్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామాచారి, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కె.శ్రీనివాసరావు టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి.ప్రకాష్ రావు, టీఎస్ యుటిఎఫ్ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు టిపిటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.రామచంద్, టీఎస్ యుటిఎఫ్ టిపిటిఎఫ్ వివిధ మండలాల బాధ్యులు కె.సైదులు ఆర్. భాష్య, బి.రఘునందన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ





**- రోహిత్ రాజు ఐపీఎస్**

**- రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ నేరాలపై పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జులై 30 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సుజాత నగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్ఐ ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చీర్కపల్లిలో ఇందిరమ్మ ఇంటి తొలి గృహప్రవేశం





**- హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**- దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించిన ఎమ్మెల్యే**

**- ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరిన సొంత ఇంటి కల**

**- ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు**

**- ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సొంతింటి కల నెరవేరింది.**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 30 (నిజం చెపుతాం)ఎన్నో ఏళ్లుగా సొంతింటి నిర్మాణం కోసం కళ్ళు గన్న కుటుంబాలు నేడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో వారి సొంతింటి కలలను నెరవేర్చుకుంటున్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మేఘా రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.వనపర్తి నియోజకవర్గం ఏదుల మండలం చీర్కపల్లి గాంధీనగర్ కాలనీలో దేవరీ రేణుక భర్త ఎల్ల స్వామి నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గృహ నిర్మాణం చేసుకున్న కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు అనుభవించారనినేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల ఖర్చుతో సొంతింటి కల సహకారం చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తి నియోజకవర్గ మొత్తంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అవుతున్నాయని మరో 2000 ఇండ్లను అదనంగా మంజూరు చేయించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ మూడేళ్ల కాలంలో నియోజకవర్గంలో పూరిగుడిసె, రేకుల ఇల్లు, పాత మట్టి మిద్దెలు లాంటివి లేకుండా అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి ఇంటి ఇబ్బందులు తొలగించి సొంత ఇంటి కల నెరవేరుస్తామన్నారు.గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్, రేవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జమ్మి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి, సురేష్ గౌడ్, బాలస్వామి, చీర్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరశు రాములు, వెంకటస్వామి,రవి, కాశీం, రామకృష్ణ, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల నిలయంగా ఏఎంసీ కాలనీ.....!

**- అంగన్వాడి బిల్డింగ్ లేక చిన్నారుల అవస్థలు**

**- ఏఎంసీ కాలనీలో సిపిఐఎం ఆధ్వర్యంలో సమస్యల అధ్యయన యాత్ర**



భద్రాచలం జులై 30 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:600 కుటుంబాలు కలిగిన ఏఎంసి కాలనీలో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతూ సమస్యల నిలయంగా తయారైందని పడకేసిన పారిశుధ్య ప్రభావంతో ఇంటికో జ్వర బాధితుడుతో ఏఎంసీ కాలనీ వనికి పోతుందని గ్రామపంచాయతీ అధికారులు వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏఎంసీ కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ ఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమస్యల అధ్యయన యాత్ర ఏఎంసి కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పారిశుధ్య సమస్యతో వస్తున్న సమస్యలను సిపిఐఎం బృందం దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ ఏఎంసి కాలనీలో ఉన్న విద్యార్థుల కోసం గతంలో సున్నం రాజయ్య హాయంలో యుపిఎస్ పాఠశాలను మంజూరు చేపించి నిర్మిస్తే విద్యార్థులు తక్కువగా ఉన్నారన్న సాకుతో స్కూల్ ని మూసివేసారని అది కూడా శిథిలావస్థకు చేరిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి బిల్డింగ్ లేకపోవడం వల్ల చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ స్థలం కేటాయించిన ఇప్పటివరకు అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం జరగలేదని వెంటనే అంగన్వాడీ బిల్డింగ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నుండి వస్తున్న వ్యర్థ జలాలు పూర్తిస్థాయిలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లమీదకి వచ్చి చేరి దోమలు సైర విహారం చేస్తున్నాయని వెంటనే ఈ సమస్య పరిష్కారం కోసం అధికారులు పూనుకోవాలని డిమాండ్ చేశారు. కరకట్ట స్లూ ఈజ్ ల నుండి వచ్చే లీకేజీ వాటర్ తో పాటు లాకులు వేయడంతో నిలిచిపోయే బ్యాక్ వాటర్ తో ఏఎంసీ కాలనీ ముప్పు గురవుతుందని జంబో మోటార్లను ఏర్పాటు చేసి నీటిని తోడే ప్రక్రియను చేపట్టాలని ఆయన కోరారు. ఏఎంసి కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అధికారులు వెంటనే స్పందించకపోతే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ అధ్యయన యాత్రకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అధ్యక్షత వహించగా పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు పుస్తెల జ్యోతి కుంజ శ్రీనివాస్ శాఖ కార్యదర్శి సీత అజయ్ కుమార్ స్థానిక నాయకులు అల్లాడి సత్యవతి రమాదేవి రాణి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 30 (నిజం చెపుతాం) పెద్దమందడి మండలం చిన్న మందడి గ్రామానికి చెందిన పద్మమ్మ భర్త కురుమూర్తి, శాంతమ్మ భర్త రాములు గారికి చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు బుధవారం భూమిపూజ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతున్నాయని మంజూరైన ఇండ్లను సకాలంలో పూర్తి చేసుకోవాలన్నారు.ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల గృహప్రవేశాలకు వచ్చి నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేస్తారని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భవిత కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 30 (నిజం చెపుతాం) వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు 8 లక్షల వ్యయం తో చేపట్టనున్న భవిత కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారూ. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సంబంధించిన విద్యార్థులకు వారికి అనుగుణంగా విద్యా బోధన అందించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందనిబుద్ధి వైకల్యం కలిగిన ప్రతి ఒక్కరూ ఇక్కడ అందించే అధునాతన విద్యను సద్వినియోగం చేసుకోవాలనీ ఎమ్మెల్యే సూచించారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం తయారు చేయడానికి నూతన వంటగది నిర్మాణానికి భూమి పూజ చేశారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ, రఘు ప్రసాద్, గ్రామ నాయకులు శ్రీశైలం, చందు విద్యాశాఖ అధికారులు మహానంది ఎంఈఓ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల కల నెరవేర్చినా కాంగ్రెస్ పార్టీ

**- రాష్ట్ర పశుసంవర్ధక,మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 30 (నిజం చెపుతాం)బుధవారం ఆత్మకూరు మండలంలోని మార్కెట్ యార్డులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుకు అర్హత ఉండి దరఖాస్తులు చేసుకున్న అనేక మంది పేద ప్రజలకు గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు జారీ చేయలేదని దాని వల్ల వారు ఎంతో నష్టపోయారన్నారు. ఈ ప్రభుత్వం అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేస్తుందని తెలియజేశారు.తెల్ల రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా కార్డులు ఇవ్వడంతో పాటు వారి అభిప్రాయాలను అడిగారు. స్పందించిన లబ్ధిదారులు రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకొని 10 సంవత్సరాలు అయినప్పటికీ కార్డులు ఇవ్వలేదని, ఈ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు పొందడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ఆత్మకూరు మండలంలో కొత్తగా ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించడానికి స్థలం కేటాయించమని జిల్లా కలెక్టర్ కు ప్రతిపాదనలు చేస్తే గట్టిగా కృషి చేసి ఇరిగేషన్ శాఖకు సంబంధించిన 4 ఎకరాల స్థలం ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించారని అందుకు జిల్లా కలెక్టరు ను ధన్యవాదాలు తెలిపారుజిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న పేదలకు ఇప్పుడు రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.తెల్ల రేషన్ కార్డుతో పాటు లబ్ధిదారులకు రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని, వర్షాకాలంలో మూడు నెలల బియ్యం ఒకేసారి అందజేయడం జరుగుతోందన్నారు. ఆత్మకూరు మండలానికి ఇప్పుడు 3500 రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని ఇందులో ఇప్పటికే ఉన్న 2000 కార్డుల వారికి కొత్తగా వారి కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసి ఇవ్వడం జరిగిందన్నారు. కొత్తగా 565 కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు అనేది నిరంతర ప్రక్రియ అని ఇంకా ఎవరైనా కార్డు మంజూరు కానివారు ఉంటే మండల అభివృద్ధి అధికారి కార్యాలయం లేదా తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు తెల్ల రేషన్ కార్డు లేనికారణంగా నష్టపోయిన ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు తదితర పథకాలకు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు.అంతే కాకుండా మక్తల్ నియోజకవర్గానికి సంబంధించిన ఆత్మకూరు, అమర్చింత మండలాలకు మంత్రి వర్యులు 400 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చాంద్ పాషా, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీలో భారీగా చేరికలు..





**-బిజెపి పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు.**

బయ్యారం:జులై.30.(నిజం చెపుతాం)బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు కు మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా సత్యనారాయణపురం గ్రామ సరిహద్దులో ఇల్లందు - మహబూబాబాద్ ప్రధాన రహదారి పై పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి మాజీ జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వరరావు పూలబోకేలు ఇచ్చి శాలవాలతో స్వాగతం పలికారు.రాష్ట్ర అధ్యక్షుడు షెడ్యూల్లో భాగంగా సత్యనాయాపురం గ్రామంలో పార్టీ చేరికలకు కొంత సమయం వెచ్చించినా,సమయాభావం వల్ల అధ్యక్షుడు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి తన వాహనంలో షెడ్యూల్ ఆలస్యం కావడంతో అత్యవసరంగా వెళ్లవలసి వచ్చినట్లు,మరోసారి వీలు చూసుకొని బయ్యారం పర్యటనకు వస్తానని మాజీ జిల్లా అధ్యక్షునికి ఎలమంచిలి వెంకటేశ్వరరావుకు తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుని సమక్షంలో పార్టీలో చేరాలని అనుకున్న నాయకులకు,కొంతమందికి కొంత నిరాశ కలిగి అక్కడినుండి వెళ్ళిపోయారు. అనంతరం మాజీ జిల్లా అధ్యక్షుడు ఎలమంచిలి వెంకటేశ్వరరావు సమక్షంలో, బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల నుండి పలువురు నాయకులు,మాజీ సర్పంచ్ లు ముఖ్య నేతలు,గంధంపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుగులోత్ శ్రీనివాస్ నాయక్,వెంకట్రాంపురం మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ నుంచి బిజెపి పార్టీలో చేరి పార్టీ కండువా కప్పుకున్నారు.బయ్యారం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్, ఊకె రామ్మూర్తి, ఆధ్వర్యంలో ఇర్సులాపురం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి రేఖా ఉప్పలయ్య,బీరోని మడవ గ్రామం నుండి లూనావత్ శ్రీను,ఇతర గ్రామాల నుండి ధారావత్ వినోద్ తో పాటు పెద్ద ఎత్తున సుమారుగా 150 మంది కుటుంబాలు సంబందించిన కార్యకర్తలు బీజేపీ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు దాసరి క్రాంతి కుమార్,వన్నం రామారావు,కుడియాల చంద్రయ్య,బిజ్జ కనకయ్య,ఆడపు జయ్ ప్రసాద్,నాద్దునురి మంగమ్మ,పోలేబోయిన నరేష్,బానోత్ రమేష్,డెరంగుల రాంబాబు,బొల్లి రామ్మూర్తి,సూర్నపాక విజయ,జెర్రీపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడు నాణ్యమైన సన్న బియ్యం తినాలి





**- శాసనసభ్యులు మేఘా రెడ్డి,కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 30 (నిజం చెపుతాం)అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు.బుధవారం ఖిల్లా ఘన్పూర్ మండల కేంద్రంలో ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తోందని తెలిపారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతోపాటు, గృహలక్ష్మి పథకంతో అర్హులైన వారందరికీ 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తుందని చెప్పారు. అదేవిధంగా రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇవ్వడమే కాకుండా గతంలో వారు తీసుకున్న రుణాలు కూడా మాఫీ చేసి వారికే అండగా నిలిచిందన్నారు. యువత కోసం దాదాపు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని గుర్తు చేశారు. ప్రతి పేదవాడు నాణ్యమైన సన్న బియ్యం తినాలని ఆలోచనతో రేషన్ కార్డు కలిగిన పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని చెప్పారు. మిగిలిన పెండింగ్ స్కీం లను కూడా ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి బీసీలకు రిజర్వేషన్ల కోసం కృషి చేస్తున్నారని ఇందుకోసం కేంద్రంపై ఒత్తిడి కూడా తీసుకువస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఇప్పుడు ఖిల్లా ఘనపూర్ లో 3489 మంది లబ్ధిదారుల తో 520 కొత్త రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం దాదాపు 10 ఏళ్లపాటు రేషన్ కార్డులను ఇవ్వడం విస్మరించిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని దీనికి లాస్ట్ డేట్ అనేది లేదని ఎప్పుడైనా అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. రేషన్ కార్డులు ఉన్నవారికి ప్రభుత్వ పథకాలను పొందడానికి సులువు అవుతుందని, కాబట్టి పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియతో పేదలు ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న వారికి లబ్ధి చేకూరనుందని చెప్పారు. సంక్షేమ పథకాల లబ్ధి పొందడానికి రేషన్ కార్డు అవసరం కాబట్టి ఇప్పుడు రేషన్ కార్డుల పంపిణీ ద్వారా కార్డులు తీసుకున్న వారందరూ ప్రభుత్వ పథకాలను పొందవచ్చని కలెక్టర్ గుర్తు చేశారు.అందులో భాగంగానే నేడు ఖిల్లాఘన్పూర్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, ఖిల్లా ఘన్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు విజయ్, దివ్యాంగుల సంఘం అధ్యక్షులు రమేష్, సింగిల్ విండో చైర్మన్ మురళీధర్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సు దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 30 (నిజం చెపుతాం)బుధవారం ఆత్మకూరు మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.రెవెన్యూ సదస్సు సందర్భంగా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పై తహసిల్దార్, డి.టి ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.మొత్తం వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు పరిష్కరించారు? ఎంతమందికి నోటీసులు జారి చేశారు.సక్షేషన్ ఎన్ని పరిష్కరించారు మిగిలిన దరఖాస్తుల పై తీసుకున చర్యలు ఏంటని ప్రశ్నించారు.నోటీసులు జారి చేయాల్సిన వారికి త్వరగా నోటీసులు పంపించాలని అదేవిధంగా కలెక్టర్ లాగిన్ కు పంపించాల్సినవి సైతం త్వరగా పంపించాలని సూచించారు.భూభారతి దరఖాస్తులు పరిష్కరించడంలో వేగం పెంచాలని ఆదేశించారు.తహసిల్దార్ చాంద్ పాషా, డి.టి ఉన్నారు.

# గ్రామ గ్రామాన రేషన్ కార్డుల జాతర





**- ఒకే రోజు 22968 రేషన్ కార్డుల పంపిణీ**
**- పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్**
**- కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామీణ అభివృద్ధి సాధ్యం**
**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 30 (నిజం చెపుతాం)వనపర్తి మండలం వనపర్తి మున్సిపాలిటీకి సంబంధించి పట్టణంలోని ఎంబి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో 14635 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదని ఎమ్మెల్యే విమర్శించారు.నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారు.గ్రామ గ్రామాన వందల వేల సంఖ్యలో కొత్త రేషన్ కార్డులు మంజూరు అవ్వడంతో నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం నేడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, రేషన్ కార్డుల పంపిణీతో నిరుపేదలు గ్రామాలలో ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు.వనపర్తి నియోజకవర్గం లో నాయకులు తనతో అభివృద్ధితో పోటీపడాలని అనవసరమైన విమర్శలు చేయకూడదని ఎమ్మెల్యే సూచించారు.ఇప్పటికే 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులు వనపర్తి లో కొనసాగుతున్నాయన్నారు.దాదాపు మరో 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను త్వరలోనే చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తి నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలలో లేని నికృష్ట పాలన గత పదివేలలో కొనసాగిందని, పదేళ్లలో కబ్జాలపై దృష్టి పెట్టారే తప్ప అభివృద్ధిపై పెట్టలేదని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో తీసుకువచ్చిన సాగునీటి కాలువలకు బొక్కలు పెట్టి తామే నీరు తెచ్చామని పేర్లు మార్చుకొని తిరిగినంత మాత్రాన అది సార్ధకం అయిపోదని ఎమ్మెల్యే దూషించారు.కాంగ్రెస్ సర్కార్ పాలనపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనునిత్యం విమర్శలు చేసే కేటీఆర్ కు ఎమ్మెల్యే నేరుగా సవాల్ విసిరారు.వనపర్తి నియోజకవర్గానికి నేను ఎమ్మెల్యే ఎలాగో కేటీఆర్ కూడా ఎమ్మెల్యే లేనని ఎమ్మెల్యే స్థాయి నాయకుడికి ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా తాము సిద్ధంగా ఉన్నామని ఎక్కడికైనా వస్తామని ఎమ్మెల్యే కేటీఆర్ కు నేరుగా సవాల్ విసిరారు.నేటి ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఈ క్రమంలోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టిసి బస్సులు కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా నియమించి ప్రధానోపాధ్యాయులకు సైతం హాజరు తీసుకునే పవర్ మహిళలకు ఇచ్చింది నేటి రేవంత్ సర్కార్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ఎమ్మెల్యే పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర శాఖ అధికారులు విశ్వనాథ్, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఘన్పూర్ సింగిల్బండ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సాయి చరణ్ రెడ్డి,

## మహాదేవుని ఆలయంలో గుప్త నిధుల తవ్వకాల కల కలం..!





బయ్యారం:జులై.30. నిజం చెపుతాం)బయ్యారం మండల పరిధిలో పురాతన రెండు మహాదేవుని ఆలయాలు ఉన్నాయి.ఒక ఆలయం వెనుక ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తులు,గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు,ఆలస్యంగా వెలుగులోకి వచ్చి కలకలం రేపుతుంది.స్థానికులు,రైతులు తెలిపిన వివరాల ప్రకారం బయ్యారం మండల కేంద్రంలో మహాదేవుని ఆలయ ప్రాంతం, హిందూ స్మశాన వాటిక ఉన్న ప్రదేశం దగ్గర అటువైపు రాత్రి సమయంలో ఎవరు రారని గమనించిన,కొంతమంది గుప్త నిధుల వేటగాళ్లు మొక్క జొన్న చేనులో నుండి రోడ్డు పక్కన ఉన్న మహాదేవుని ఆలయంలో గుప్తనిధుల కోసం,గత మూడు రోజుల క్రితం తవ్వకాలు చేపట్టినట్లు స్థానికులు తెలిపారు.ఆలయం పక్కన రైతులు అక్కడ పరిస్థితిని గమనించి,గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన విషయాన్ని గ్రామస్తులకు తెలియజేయ్యడంతో గుప్తనిధుల విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది.ఆలయ వెనక భాగంలో గుర్తు తెలియని వ్యక్తులు తవ్వకాలు చేపట్టినట్టు తెలుస్తుంది. గుప్తనిధుల కోసం చేపట్టిన తవ్వకాలు అసంపూర్తిగా జరిగినట్లు స్థానికులు గుర్తించారు.దుండగులు వెంట తెచ్చిన జెసిబి వాహనంతో ఆలయ వెనక భాగంలో తవ్వకాలు చేసి,పెద్ద బండ రాళ్లు తీయడం సాధ్యం కాక మధ్యలోనే,తవ్వకాలు వదిలేసి వెళ్లిపోయినట్లు రైతులు ,గ్రామస్తుల నుండి ఆరోపణలు వెలువడుతున్నాయి.గుప్త నిధులు తవ్వకాలు జరిపి వెళ్లే క్రమంలో స్మశాన వాటికలో స్నానాల కోసం ఉపయోగించే బోర్ వెల్ ను జెసిబి ధ్వంసం చేసినట్టు స్థానికులు ద్వారా తెలుస్తుంది.ఇల్లందు మహబూబాబాద్ హైవే పై ఉన్న సీసీ టీవీ పూటేజ్ ను పరిశీలిస్తే దుండగులు ఉపయోగించిన జేసీబీ ఎక్కడిది అనే విషయం తెలుస్తుందని స్థానికుల మాట.గుప్త నిధులు తవ్వకాలు జరిపిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని పలువురు వేడుకుంటున్నారు.

## గిరిజనుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలి



మచిలీపట్నం, జూలై 30,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు వారికి అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చలమచర్ల పద్మరాజు కోరారు.కృష్ణా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ధూర్జటి నీ కలిసి గిరిజనుల సమస్యలపై వినతి పత్రం అందచేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల్లో తొంభై శాతం కు పైగా నిరక్ష రాస్యులే వున్నారని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై కనీస అవగాహన కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చల్ల పల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో గిరిజనుల కోసం స్వచ్ఛా భారత్ క్రింద 32 మరుగు దొడ్లు మంజూరు చేశారని,కానీ దాదాపు రెండు న్నర సంవత్సరాలు గడిచినా నేటికీ వాటి నిర్మాణం జరగలేదని అసంతృప్తి వ్యక్తం చేసారు.ప్రభుత్వం సహకరించినా అధికారుల నిర్లక్ష్యం కారణంగా అమాయక గిరిజనులు నష్ట పోతున్నారని వాపోయారు.అలాగే నేటికీ ఆధార్ కార్డు లేనివారు ఉన్నారని,అటువంటి వారినీ గుర్తించి వారికి ఆధార్ కార్డులు అందజేయాలని కోరారు. ఆధార్ నమోదు కేంద్రాలు దూరంగా ఉండటంతో,వారు ఆసక్తి చూపించటం లేదని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పాఠశాలల్లో బోధనేతర పనులు రద్దు చేయాలని డిమాండ్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... జూలై 30..నిజం చెపుతాం న్యూస్...ప్రభుత్వ పాఠశాలల్లో బోధనేతర పనులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రామచంద్రపురం మండల వ్యాప్తంగా బుధవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్బంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు పి. సురేంద్ర మాట్లాడుతూ... పాఠశాలల్లో బోధనేతర పనులు, వివిధ యాప్ లు,పి -4, విద్యా శక్తి వంటి కార్యక్రమాలలో ఉపాధ్యాయులను మినహాయించాలని డిమాండ్ చేశారు. సెలవు రోజుల్లో శిక్షణా కార్యక్రమాలు నిలుపుదల చేయాలన్నారు. బదిలి అయిన ఉపాధ్యాయులకు రెండు నెలల జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు. ఆడిట్ కమిటీ సభ్యులు పి శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు.ఆగష్టు 2న జరిగే ప్యాప్టో ధర్నాకు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆడిట్ కమిటీ సభ్యులు పాకాలపాటి శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి ఎం. ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల ఐక్యత సంక్షేమం కోసం తెలంగాణ వర్కింగ్ జర్న లిస్ట్స్

**- ఎక్సైజ్ సూపరింటెండెంట్ కిరణ్ తోటీడబ్ల్యూజేఏ కరపత్ర ఆవిష్కరణ.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 30, (నిజం చెప్తా%శీ% న్యూస్)"చేతులు కలిస్తేనే చరిత్ర సృష్టించగలం" అన్నట్లుగా, జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీడబ్ల్యూజేఏ) ద్వితీయ మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఎక్సైజ్ సూపర్డెంట్ కిరణ్ బుధవారం ఆవిష్కరించారు, ఈ కార్యక్రమానికి సరికొత్త శోభను తీసుకొచ్చారు. జర్నలిస్టుల ఐక్యతకు, సంక్షేమానికి పాటుపడే ఈ మహాసభలు విజయవంతం కావాలని అందరూ ఆకాంక్షించారు.ఈ వేడుకలో టీడబ్ల్యూజేఏ ద్వితీయ మహాసభ అవహన కమిటీ కన్వీనర్ బానోతు లక్ష్మణ్, గుగులోత్ శ్రీనివాస్ నాయకులతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## ఉత్తమ విద్యార్థికి ఆర్థిక సహాయం

కాకినాడ, జూలై 30 (నిజం ప్రతినిధి): స్థానిక రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ కాకినాడ ఎలైట్ ఆధ్వర్యంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఉద్యోగుల సౌజన్యంతో ఉత్తమ విద్యార్థికి రూ. 15 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఐ. ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన రాష్ట్రంగా దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. నేటి విద్యార్థులు చక్కటి విద్యను అభ్యసించడం అత్యంత ఆవశ్యకమన్నారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పేద విద్యార్థికి ఉన్నత విద్య కోసం తమ గిడ్డంగుల సంస్థ ఉద్యోగుల సౌజన్యంతో ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని ప్రసాద్ నాయుడు తెలిపారు . ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ , బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు, డాక్టర్ శిరీష, యస్. శ్రీ నగేష్, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఉత్తమ విద్య, వసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 30 (నిజం చెపుతాం)బుధవారం ఖానాపూర్‌లోని ప్రభుత్వ గిరిజన బాల, బాలికల వసతి గృహాలను ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని నాణ్యమైన విద్యను అందించాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు, ఉదయం%-%సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించాలని సూచించారు. సిలబస్‌ను నిశ్చిత సమయంలోగా పూర్తి చేయాలని చెప్పారు. వంటగదిని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కూరగాయలు, వంట సామాగ్రిని పరిశుభ్రంగా నిల్వ ఉంచాలన్నారు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా, తక్షణమే మెరుగైన చికిత్స అందించాలన్నారు. రాత్రి వేళల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులకు అందుబాటులో ఉండాలన్నారు. [illegible] సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వసతి గృహాల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తోందని తెలిపారు. అధికారులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వసతి గృహాల్లో సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం కలెక్టర్ భవిత కేంద్రంను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, తహసీల్దార్ సుజాత, ఎంపిడిఓ సునీత, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకంపై అధికారులతో చర్చ సమావేశం



కాకినాడ, జూలై 30 (నిజం ప్రతినిధి) అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి జిల్లాలోని అర్హులైన రైతులు తమ బ్యాంకు ఖాతాలకు ఎన్పీసీఎల్ లింక్, ఇన్ యాక్టివ్ లో ఉన్న బ్యాంక్ ఖాతాలకు ఈ-కేవైసీ చేయించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా రెవెన్యూ, వ్యవసాయం, లీడ్ బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ అధికారులతో అన్నదాత సుఖీభవ పథకంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు అన్నదాత సుఖీభవ పథకం కింద అందించనున్న ఆర్థిక సహాయం అర్హులైన రైతులందరికీ అందేలా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 2న పీఎం కిసాన్ నిధులతో పాటు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లోకి రూ.7 వేలు జమ చేయనుందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అర్హులైన రైతులు తమ బ్యాంకు ఖాతాలకు ఎన్పీసీఎల్ (నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) లింక్ చేయించుకోవాలన్నారు. అదేవిధంగా ఇన్ యాక్టివ్ లో ఉన్న బ్యాంక్ ఖాతాలకు ఈ-కేవైసీ చేయించుకోవాలన్నారు. ఈ అంశంపై సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు సమావేశంలో డీఆర్వో వెంకటరావు, వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్, ఎల్డీఎం సీహెచ్ఎస్వీ ప్రసాద్, పోస్ట్ ఆఫీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్ పర్యటనలో నాలుగో రోజు సీఎం చంద్రబాబు వరుస భేటీలు

సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటనలో బిజీబిజీగా ఉంది. ఇవాళ నాలుగో రోజు పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి వేర్వేరుగా సమావేశమయ్యారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరిశంకర్ నాగభూషణంలతో సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు.అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కుల ఏర్పాటుకు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సమావేశంలో చంద్రబాబు వివరించారు. తమ సంస్థ నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ఏపీని ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా పరిగణిస్తామని కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు చెప్పారు.వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్ లేతో చంద్రబాబు చర్చించారు. రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సముఖుత వ్యక్తం చేశారు.పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్ కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్-ఎస్ఎంబీసీ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్ తో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. వివిధ ప్రాజెక్టుల్లో అవసరమైన ఆర్థిక భాగస్వామ్యంపై ఎస్ఎంబీసీ ప్రతినిధితో చంద్రబాబు మాట్లాడారు.ఇందులో భాగంగా ఫైనాన్స్, ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ ఫైనాన్సింగ్ వంటి రంగాలపై తాము ఆసక్తితో ఉన్నామని చంద్రబాబుకు ఎస్ఎంబీసీ ప్రతినిధి రాజీవ్ కన్నన్ వివరించారు. అలాగే గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై టెమసెక్ హెల్డింగ్స్ ప్రతినిధి దినేశ్ ఖన్నాతో సీఎం చర్చించారు.దాంతో వివిధ రంగాల్లో పెట్టుబడుల విస్తరణకు తమ కంపెనీ సిద్ధంగా ఉందని దినేశ్ ఖన్నా తెలిపారు. ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశంపై ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని దినేశ్ ఖన్నా హామీ ఇచ్చారు.

## గ్రీన్ ట్యాక్స్ తగ్గించడంతో కూటమి నాయకులకు ధన్యవాదాలు...

**- లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దుగ్గన నాగరాజు (బాబ్జి)**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జూలై 30:- కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ తూరంగి గ్రామం రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభంలో లారీ రవాణా రంగం కూరుకుపోయిందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దుగ్గన నాగరాజు (బాబ్జి) పేర్కొన్నారు. గ్రీన్ ట్యాక్స్ తగ్గించడంతో కాకినాడ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొనిదేల పవన్ కల్యాణ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు.

